WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిష్పక్షపాత జర్నలిజం
శుక్రవారం, ఫిబ్రవరి 28, 2025 | సంపుటి - 21 | సంచిక 163 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అంకురం..

దురదకూ
గోకుడుకూ పుట్టేది
కాదు విప్లవం.
ఎన్నాళ్లనుంచో
పాతిపెట్టబడిన
రగిలే ఒక
అగ్నికణం తాళలేక
ఒకనాడు నెత్తురు
విత్తనమై మొలకెత్తి
రేపటి సంగ్రా
మానికి పెద్ద ఎత్తున
ఆయత్తమయే
సత్తా.

- అలిశెట్టి ప్రభాకర్




ఐక్యత కోసం జరిగిన

## మహా యజ్ఞం

- కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది
- ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి
- కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి



# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

**వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ**

- దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించాం
- హెచ్‌సిఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సిఎం రేవంత్
- ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ప్రభుత్వం చొరవ
- వివాదాల పరిష్కారానికి అంగీకారం
- ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం రేవంత్ సమీక్ష

**దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇవి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు.మాదాపూర్‌లో హెచ్‌సిఎల్ టెక్ నూతన క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.**

హైదరాబాద్,ఫిబ్రవరి27(నినాదం):

హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని సీఎం రేవంత్ కొనియాడారు. దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. 'తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. ▸▸తరువాయి2లో

# మార్చి 2న ఆస్కార్ పురస్కారాల వేడుక

**లాస్ ఎంజిల్స్ వేదికగా ప్రదానోత్సవం**




న్యూయార్క్, నినాదం:

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న 97వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవం మార్చి 2న భారత కాలమానం ప్రకారం మార్చి 3న అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో జరగనుంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారాన్ని సొంతం చేసుకోవటానికి పలువురు నటీనటులు, దర్శకులు పోటీపడ్డారు. 1968 తర్వాత సంగీత నేపథ్యం ఉన్న రెండు సినిమాలు వికెడ్, ఎమిలియా పెరెజ్ ఆస్కార్‌కు నామినేట్ అయ్యాయి. ఆస్కార్ చరిత్రలో రెండు మ్యూజికల్ బ్యాక్‌డ్రాప్ ఉన్న చిత్రాలు 10 లేదా అంత కంటే ఎక్కువ కేటగిరీల్లో నామినేట్ కావటం ఇది రెండోసారి. మొత్తం నామినేషన్లలో రేసులో ఎమిలియా పెరెజ్ 13 విభాగాల్లో ముందంజలో ఉంది. ▸▸తరువాయి2లో

# తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

**మే 7 నుంచి 31 వరకు గ్రాండ్ ఫినాలె**

**వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా పాల్గొననున్న దేశాలు**

హైదరాబాద్, నినాదం:

మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ▸▸తరువాయి2లో

# మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

**రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం**

**కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా**

- సీఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తరువాయి 2లో..

న్యూఢిల్లీ, నినాదం:

ఎవరిని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారు...ఎవరిని మీరు విమర్శిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో రెండోదశను అడ్డుకున్నట్లు రుజువులు చూపాలని సవాల్ చేశారు. విస్తరణకు పైసా లేకున్నా పనులు ఎలా చేపడతారని కూడా ఎదురు ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే

- రాష్ట్ర ప్రాజెక్టులపై అనేకమార్లు కేంద్రానికి నివేదించాం
- గత పదేళ్లలో కాలయాపన చేసిన బిఆర్ఎస్
- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు

సిద్దిపేట, నినాదం:

తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న తమ నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ సంప్రదించలేదని రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదని.. ప్రధాని వస్తే కేసీఆర్ కలవడం లేదని ఏదేదో చెప్పి కాలం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రంలో ▸▸ 2లో



తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన**



హైదరాబాద్, నినాదం:

తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ పక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్` మెదక్`నిజామాబాద్` ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు ▸▸ 4లో




ముగిసిన మహాకుంభ

# మహోత్సవం

**శివరాత్రి స్నానాలతో కుంభమేళాకు ముగింపు**

**నభూతో..న భవిష్యత్ అన్న చందంగా సాగిన క్రతువు**

ప్రయాగరాజ్, నినాదం:

మహాకుంభమేళా సంబరం ముగిసింది. అనూహ్యంగా ప్రపంచమంతా భారత్ వైపు చూసేలా ఈ ఆధ్యాత్మిక క్రతువు సాగింది. కోట్లాదిమంది హాజరై పుణ్యస్నానాలు చేసిన ఇతివృత్తం గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పవచ్చు. ▸▸ 4లో

# మరో వివాదంలో ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్

**400 మంది ట్రైనీ ఉద్యోగుల తొలగింపు**

- కార్మిక సంఘాల ఆందోళన
- ప్రధాని కార్యాలయానికి ఫిర్యాదు




న్యూఢిల్లీ, నినాదం:

ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఇటీవల మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ కంపెనీకి చెందిన మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీ ఉద్యోగులను విధుల్లో నుంచి తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై కార్మిక యూనియన్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా ఈ వ్యవహారం ప్రధానమంత్రి కార్యాలయానికి చేరింది. 2లో

# విద్య శాఖలో అవినీతి కంపు !



- ఒక్కో పనికి ఒక్కో రేటు
- రిజిస్ట్రేషన్ ఫైల్ కదలికకు లంచం డిమాండ్
- మహమ్మదాబాద్ ఎంఈఓపై డీఈఓకు ఫిర్యాదు
- పలు మండలాల్లో ఇదే పరిస్థితి
- ఫిర్యాదు చేసిన కూడా చర్యలు శూన్యం

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో (నినాదం):

వివరాలు 5లో..



# ప్రయోగాత్మక విద్యపై పట్టింపేది..?

- సర్కార్ బడుల్లో కానరాని సైన్స్ ప్రయోగాలు
- ఒక్క రోజుకే పరిమితమవుతున్న సైన్స్ డే
- కార్యరూపం దాల్చని విద్యార్థుల ఆలోచనలు
- నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి పెంపొందించాలనే ఆలోచనతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రయోగాత్మక విద్యపై పట్టింపు కన్పించడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మక విద్య కానరావడం లేదు. విద్యార్థులతో చేయించాల్సిన సైన్స్ పరికరాలు బీరువాలో దుమ్ము ధూళితో మూలుగుతున్నాయి. సైన్స్ దినోత్సవం నాడు ఏడాదికొక్క సారి సైన్స్ పరికరాల దుమ్ము దులిపి ప్రదర్శిస్తున్నారు. మరుసటి రోజు నుంచి మళ్లీ బీరువాలకే పరిమితమవుతున్నాయి. ఇన్‌స్పైర్ అవార్డు పేరిట వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులతో ప్రయోగాలు చేయాల్సి ఉండగా ఆ దిశగా అడుగులు వేయడం లేదు. 2లో

# ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం

**న్యూఢిల్లీ, నినాదం:**
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

# మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?' అని కిషన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణకు సిఎం రేవంతా లేక తానా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం పక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్??పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారని రేవంత్ ఆరోపించారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానం చేసి గండపెండేరం తొడుగుతా. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి కిషన్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు.

# తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే



ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని చాలాసార్లు కలిసి అడిగామని గుర్తుచేశారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృష్ట్యా రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు మెట్రో మలిదశ , మూసీ, ఓఆర్ఓఆర్, ట్రిపుల్ ఆర్ , హైదరాబాద్ తాగునీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించామని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చాల్సి ఉందని అన్నారు. కిషన్ రెడ్డి రాష్ట్రానికి నిధులు తేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ వేరు కాదని గమనించాల్సి వస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అని ముందు నుంచి చెబుతున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా తీసుకున్న కుల సర్వేపై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా, ఉద్యోగ, ఉపాధి కొంతమంది నేతలు తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ – ఇండియా అంటూ నేతలు రెచ్చగొడుతున్నాని ధ్వజమెత్తారు. తమకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. తమిళనాడులోఎన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరూ ఒక్క మాట మీదనే ఉంటారని చెప్పారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలని కోరారు. అది కేంద్ర ప్రభుత్వం బాధ్యతని.. లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మాజీ మంత్రి కేటీఆర్ మాటలు వింటే నవ్వువస్తోందని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం తాగు, సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు



**మొదటిపేజీ తరువాయి**

రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, దిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

**ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ప్రభుత్వం చొరవ**

ఎమ్మార్ ప్రాపర్టీతో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. వారి న్యాయకమిటీ అందించే సూచనలు,సలహాలు స్వీకరిస్తామని తెలిపింది. వివిధ కేసులతో పెండిరగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మార్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్ లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అaర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రెటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగశాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్నంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు.

# తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

**మొదటిపేజీ తరువాయి**

ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.


IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B NAGAR.
O. S. No. 70 OF 2025

Between:
Smt. Eluri Nirmala Vijaya Kumari & 2 others
…Plaintiff No.1 to 3
AND
The Tahsildar, Hayath Nagar Mandal & All Concerned
… Defendants

PUBLIC NOTICE

To,
THE ALL CONCERNED
...Defendant No.2

Please take the notice that the Plaintiffs have filed the above Suit for Declaration to declare them as the Legal Heirs of Late. Eluri Jayaraju, who had died intestate on dated 13-05-2021, to claim the suit schedule Property, and the matter is posted on dated **10-03-2025** for appearance of the parties, if any having objections, hence, it is directed to appear before this Hon'ble Court on dated **10-03-2025 at 10.30 am**, failing which the matter will be decided on the merits of the case.

SUIT SCHEDULE PROPERTY

All that piece and parcel of land bearing the Plot No.80, in survey No.7 part, admeasuring 267 Sq.Yards or 223.24 Sq.Mtrs, Situated at Saheb Nagar Kalan Village, Hayath Nagar Revenue Mandal, Ranga Reddy District, under L.B Nagar Municipality, registration sub- district, Hyderabad East, Vide Registered Sale Deed Bearing Document No.12234/1993 dated 27-10-1993, and bounded by:
**North: Plot No.81,**
**South: Plot No.79,**
**East: Plot No.86,**
**West: 25' Wide Road.**

// BY THE ORDER OF THE COURT //
Sd/-
M/s. BALLA RATNA KUMAR
RAMAVATH JAGAN LAL
MADEM LINGAIAH.
ADVOCATES
Chambers: H.No.5-3-788, Plot No.242 (W), Vijayapuri colony, Phase-I, VanasthaliPuram, Hyderabad-70.
Cell: 9391304243
Counsel for the Plaintiffs



BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL - CUM XII-ADDL -DISTRICT JUDGE : R.R. DISTRICT AT: L.B.NAGAR.
M.V.O.P. No. 232 of 2020

Between:
Smt. Undam Sulochana & Others
...Petitioner
AND
Mr. U. Nagaraju & others
...Respondent

To.
2. Mr. Sanapa.Ganesh, S/o. Ramulu, Aged major: Occupation; Business, R/o.1.No.8-911, Marregudem Village, Yellandhu Mandal, Bhadradri Kothagudem District -507123

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (RESPONDENTS. No. 2) for compensation for Rs.15,00,000/- and the same is posted for you appearance on 04-03-2025.

You are advised to appear on 04-03-2025 at 10.30 A.M. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)
T.VENKANNA
Advocate
Counsel for Petitioner
#H.No.1-92/1/B. Ayyappa colony, Road.No.3, Thatti Annaram, Nagole X Road.
Hyderabad -68.
Mob: 9000733477.
Date: 27-02-2025
L.B.NAGAR.


# మరో వివాదంలో ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్




ఈ బలవంతపు లేఆఫ్‌ల పై ట్రైనీలు పీఎంఓకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడిరచాయి. తొలగింపులపై ప్రధాన మంత్రి కార్యాలయం లో 100కు పైగా ఫిర్యాదులు వచ్చినట్లు కథనాలు తెలిపాయి. ఈ విషయంలో జోక్యం చేసుకుని తమ ఉద్యోగాలను తిరిగి ఇప్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి తొలగింపులు జరగకుండా చూడాలని ట్రైనీలు కోరినట్లు తెలుస్తోంది. దీంతో కేంద్ర కార్మిక శాఖ స్పందించి చర్యలు చేపట్టినట్లు సమాచారం. దీనికి సంబంధించి కర్ణాటక కార్మిక శాఖకు ఫిబ్రవరి 25నే నోటీసులు పంపించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ వ్యవహారంపై రాష్ట్ర కార్మిక శాఖ అధికారులు దర్యాప్తు జరిపి కేంద్రానికి నివేదిక ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి ఆరంభంలో మైసూరు క్యాంపస్‌లోని దాదాపు 400 మందిని ట్రైనీలకు ఇన్ఫోసిస్ లేఆఫ్‌లు ప్రకటించింది. ఉన్నపళాన క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై ఇన్ఫోసిస్ ఆ తర్వాత స్పందించింది. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు వెల్లడిరచింది. ఈ పరీక్షలు సంస్థ నిబంధనల్లో భాగమేనని, కంపెనీ పురోగతికి కూడా ముఖ్యమని పేర్కొంది. 2022–23 నియామక పక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది. అయితే, గతేడాది మైసూరు క్యాంపస్‌లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై ఇన్ఫోసిస్ వేటు వేయడం గమనార్హం.

# ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

కాగా, వరంగల్` నల్లగొండ` ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్‌టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది.

# మార్చి 2న ఆస్కార్ పురస్కారాల వేడుక

ఉత్తమ దర్శకుడు, రచనా విభాగంలో నామినేట్ కాకుండా 10 కేటగిరీల్లో నామినేషన్లు అందుకున్న మొదటి చిత్రంగా వికెడ్ రికార్డు సృష్టించింది. ఎమిలియా పెరెజ్ సినిమాను జాక్వెస్ ఆడియార్డ్ తెరకెక్కించారు. పరిస్థితుల కారణంగా ట్రాన్స్‌జెండర్‌గా మారిన ఓ డ్రగ్స్ లార్డ్ అనుభవాల్ని తెరపై కళ్లకు కట్టినట్లుగా చూపించటంలో ఆయన విజయవంతం కావటంతో దర్శకుడి విభాగంలో ఆయన నామినేట్ అయ్యారు. హాలీవుడ్ నటి కర్లా సోఫియాగాస్కాన్ ఉత్తమ నటిగా నామినేషన్ దక్కించుకున్నారు. అండర్ వరల్డ్ డ్రగ్స్ నేపథ్యంలో సాగే 'ఎమిలియా పెరెజ్' చిత్రానికిగాను ఆమె ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ ఏడాది ఆస్కార్ బరిలో నిలిచిన మొదటి ట్రాన్స్‌జెండర్ కూడా ఆమె. ఫెర్నాండా టోర్రెస్ నటించిన ఐయామ్ స్టిల్ హియర్ నామినేషన్ దక్కించుకున్నారు. ఫెర్నాండా టోర్రెస్ కూడా పోటీపడుతున్నారు. ఉత్తమ సహాయనటుడి విభాగంలో కిరెన్ కల్కిన్ (ది రియల్ పెయిన్), జెరీమీ స్ట్రాంగ్ (ది అప్రెంటిస్) ఇదే మొట్టమొదటి ఆస్కార్ నామినేషన్.

# ప్రయోగాత్మక విద్యపై పట్టింపేది..?



**మొదటిపేజీ తరువాయి**

పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ప్రయోగపూర్వకంగా విజ్ఞాన శాస్త్రాన్ని అభ్యసించడం వల్ల వారిలో శాస్త్రీయ వైఖరులు, ప్రక్రియ నైపుణ్యాలు, శాస్త్రీయ పద్ధతులు పెంపొందించబడి సమాజంలోని మూఢ నమ్మకాలను పారద్రోలుటకు, భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదం చేస్తుంది. విద్యార్థులు ప్రయోగశాలలో ప్రయోగపూర్వకంగా కార్యకారణ సంబంధాన్ని నిర్ధారణ చేసుకోవడం వల్ల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వారి సృజనాత్మక శక్తిని పెంపొందించుకొని సమస్యలకు పరిష్కారాన్ని వెతికే దిశగా ఆలోచిస్తారు. విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తితో సైన్స్ ప్రయోగాలు తయారు చేయించి ప్రదర్శిస్తేనే వారిలోని ప్రతిభా పాఠవాలు వెలుగులోకి వచ్చే అవకాశముంటుంది. తద్వారా దేశానికి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో శాస్త్రవేత్తలు ఉద్భవించేందుకు బీజం పడుతుంది.

**జాతీయ సైన్స్ డే నేపథ్యం..**


భారత దేశ వైజ్ఞానిక చరిత్రలో మరిచిపోలేని రోజు ఫిబ్రవరి 28, 1928లో చంద్రశేఖర వెంకట రామన్ (సి.వి రామన్) తన పరిశోధన ఫలితాలను ప్రపంచానికి అందించారు. ఆయన కలకత్తా కేంద్రంగా ఎన్నెన్నో పరిశోధనలు చేశారు. ఆయన ఇచ్చిన పరిశోధనాత్మక వివరణలు 'రామన్ ఎఫెక్ట్' గా నేటికీ విజ్ఞాన శాస్త్రంలో నిలిచాయి. ఆయన చేసిన పరిశోధనలు 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. మన దేశం నుంచి విజ్ఞాన శాస్త్రానికి నోబెల్ బహుమతి అందుకున్న తొలి శాస్త్రవేత్త సి.వి. రామన్. బ్రిటిష్ పాలకులు ఆయనను సర్ అనే బిరుదుతో గౌరవించారు. భారతదేశం రామన్ కు భారత రత్న ఇచ్చి సత్కరించింది. కీలకమైన వైజ్ఞానిక ఆవిష్కరణ భారతదేశంలో జరిగిన విషయాన్ని భావి తరాలకు గుర్తు చేస్తూ యువతరంలో విజ్ఞాన కాంక్షను పెంచేందుకు భారత ప్రభుత్వం 28న నేషనల్ సైన్స్ డే గా జరుపాలని నిర్ణయించి, 1988 నుంచి దీన్ని అమలు చేస్తోంది. వైజ్ఞానికంగా భారత్ శక్తివంతమైన దేశంగా రూపొందించాలని సైన్స్ డే లక్ష్యం.

**ప్రయోగాత్మక విద్య అందని ద్రాక్షేనా..?**

ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రయోగాత్మక విద్య మాత్రం అందని ద్రాక్షగానే మిగులుతున్నది. భౌతిక రసాయన, జీవశాస్త్రంలోని పాఠ్యాంశాలను జోడించే సమయంలో ప్రయోగాలు చేస్తూ బోధిస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుంది. ఈ పద్ధతి ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, జ్ఞాపక శక్తి పెరిగి మెదళ్లలో నిక్షిప్తమవుతుంది. చాలా పాఠశాలల్లోసైన్స్ పరికరాలు లేకపోవడం, కొన్నింటిలో ఉన్నా వాటిని బీరువాలకే పరిమితం చేస్తున్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు ప్రతి ఏటా నిర్వహించే నేషనల్ సైన్స్ దినోత్సవాల్లో విద్యార్థుల తక్కువ సంఖ్యలో ప్రయోగాలు రూపొందించి ప్రదర్శించడం గమనార్హం.

**విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి**

**- గోదారి మల్లేశ్ టీచర్ జీవశాస్త్రం, యుపిఎస్ నాగారం పెద్దపల్లి జిల్లా**



నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు. తరగతి గది ప్రయోగశాల కృత్యాలే రేపటి సమస్యల పరిష్కార మార్గాలు. విద్యార్థులు ల్యాబ్‌లో ఉత్సాహంగా పాల్గొని సైన్స్ కార్యక్రమాలైన ఇన్స్పైర్, సైన్స్ సెమినార్, సైన్స్ ఫెయిర్, సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి వాటిలో పాల్గొని మంచి ప్రతిభ కనపరచడం ఆనందదాయకం. విద్యార్థులు పాఠ్యాంశాలను ప్రయోగపూర్వకంగా చేసి నేర్చుకుంటారు కనుక సులభంగా అర్థమవడంతో పాటు దీర్ఘ కాలం గుర్తుంచుకుంటారు. సైన్స్ ల్యాబ్ కోసం ప్రత్యేక నిధులు లేకపోవడం, పాఠశాలల్లో ప్రయోగశాలలు ఉన్నా సరైన సమయంలో నిధుల మంజూరులో జాప్యం కావడంవల్ల ప్రయోగాల కృత్య నిర్వహణలో ఇబ్బందులను అధిగమించాల్సి వస్తుంది.




## వాణిజ్య పంటలకు మార్కెట్ కల్పించలేని పాలకులు !

రకరకాల వాగ్దానాలు..రకరకాల పథకాలు...రైతులను ఆదుకునేందుకు మద్దతు ధరలు..ఇలాంటి ప్రకటనలతో ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించి అధికారంలోకి వస్తున్నా..అన్నదాతల విషయంలో ఏ ప్రభుత్వం కూడా ముందుచూపుతో వ్యవహరించడం లేదు. దీనికంతటికి ఈ దేశంలో సమగ్ర వ్యవసాయ విధానం లేదు. ఏ పంటలు పండిరచాలి..ఏ పంటలు ఎగుమతి చేయాలన్న దానిపై పాలకులకు అవగాహన లేకుండా పోతోంది. రైతుల నుంచి సమాచారం వచ్చినా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా మనదేశంలో వరి,గోధుమ, జొన్నలు లాంటి తృణధాన్యాలతో పాటు, వాణిజ్య పంటలకు కూడా అవకాశం ఉంది. మన నేతలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. ప్రధానంగా వాణిజ్య పంటలను విపరీతంగా పండిరచే ఛాన్స్ ఉంది. మిర్చి, పసుపు, పత్తి, అల్లం వెల్లుల్లి లాంటి పంటలను కూడా ఎగుమతులు చేసేలా పండిరచుకునే వీలుంది. రైతులు చెమటోడ్చి ఈ పంటలను ఏటా పండిస్తూనే ఉన్నారు. అయినా పంటల దిగుబడి రాగానే మద్దతు ధరల పేచీ..ఎగుమతుల విధానంలో పేచీ...ఇలా సవాలక్ష కొర్రీలతోరైతులను ఆగం చేస్తున్నారు. ఇంతెందకు ఇటీవల ఎపిలో మిర్చి పండిరచిన రైతులకు ప్రభుత్వాలు చుక్కలు చూపుతున్నాయి. తెలంగాణలో మిర్చితో పాటు పత్తి, పసుపు పంటలకు సకాలంలో గిట్టుబాట ధరలు రావడం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి కబుర్లు చెబుతున్న సిఎం చంద్రబాబు నాయుడు మిర్చి సేకరణ విషయంలో పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి. పండిరచిన పంటలను కొనుగోలు చేసి, పేదలకు తక్కువ ధరలకు అమ్మడం కూడా ఓ రకంగా ఆదుకోవడమే అవుతుంది. ఎగుమతులను పెంచుకోవడం ద్వారా రైతులకు అండగా నిలవవచ్చు. కానీ అలా జరగడం లేదు. రూపాయికే కిలో బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఈ దండగమారి పథకాన్ని ఎత్తేయడం లేదు. ఉపాధిహామీతో పనికిరాని పనులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఉచిత పథకాలతో కూలీలు కూడా దొరకడం లేదని సుప్రీం జడ్జి వ్యాఖ్యానించినా మొద్దు నిద్ర వీడడం లేదు. తమ భద్రతకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న నాయకులు రైతుల కోసం మాత్రం బిచ్చం వేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఇప్పుడు మిర్చి బాగా పండిరది. నిజానికి వ్యవసాయాధారిత పరిశ్రమలను పెట్టి పంటలను కొనుగోలు చేసి, మిర్చి పౌడర్‌ను తక్కువ ధరలకు ప్రజలకు అందించవచ్చు. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. మార్కెట్లో డబ్బు చెలామణి అవుతుంది. ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో ప్రోత్సాహకాలతో పంటలను అమ్మించే ప్రయత్నం చేయవచ్చు. దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచితే విదేశీ మారకం పెరగగలదు. కానీ అలా చేయడం లేదు. ఎపిలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను బేషరతుగా ఆదుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడడం కూడా తప్పే. ఇలాంటి సందర్భంలో ఎలా ఆదుకోవాలన్న ఆలోచన లేకుండాపోతోంది. లక్షల రూపాయలు పెట్టుబడి పెడితేగాని మిర్చి సాగు సాధ్యం కాదు. నారు నాటినప్పటి నుండి పంట చేతికివచ్చేంతవరకు మిర్చి రైతుది దినదిన గండం బతుకే! చీడ, పీడలు, తెగుళ్ల బెడద ప్రతిరోజూ వెంటాడుతున్నది. వీటన్నింటిని అధిగమించి యార్డు దాకా తెచ్చిన సరుకుకు నామమాత్రపు ధర కూడా పలకకపోతే సాగు చేసిన రైతు పరిస్థితి ఏమిటన్న ఆలోచన చేసేదెవరు. ఆదుకోవాలని కోరితే పండిన పంటలో పావు వంతే కొంటామనడం ఏ విధమైన ఊరడంపో అర్థం కాదు. మిగిలిన పంటను ఎవరికి అమ్ముకోవాలన్నది వారే చెబితే బాగుండేది. గత ఏడాది గరిష్టంగా క్వింటాకు 28 వేల రూపాయలు ధర పలికితే, ఇప్పుడు కేవలం 11,781 రూపాయల రేటు ఎలా నిర్ణయించారు. దీనికి ప్రాతిపదిక ఏమిటన్నద ఇపాలకులు వివరించాలి. అది కూడా నెలరోజుల వరకే కొంటామని చెప్పడం మరీ దారుణం. ఈ తరహా విధానాలు మిర్చి రైతాంగానికి పెనుశాపంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం మద్దతుగా ప్రకటించిన 11,781 రూపాయలను ప్రామాణికంగా తీసుకుని గత ఏడాది ధరలతో పోలిస్తే ఎకరాకు రెండు లక్షల రూపాయల నష్టం వస్తుందని రైతులు లెక్కలు వేసి చెబుతున్నారు. ఇంత ఘోరంగా పరిస్థితులు ఉంటే, రాష్ట్రంలో ఏ రైతు కూడా కష్టాల్లో లేరని ఉభయ సభల నుద్దేశించి చేసిన ప్రసంగంలో గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం చెప్పించడం మరీ దారుణం! ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించాలి. తక్షణం నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లను రంగంలోకి దించి రైతాంగం కోరుతున్నట్లు క్వింటాకు కనీసం 20 వేల రూపాయల చొప్పున చెల్లించి, మొత్తం పంటను కొనుగోలు చేయాలి. అన్ని రకాల షరతులను ఎత్తివేయాలి. దీనికోసం అవసరమైతే కలిసివచ్చే శక్తులను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పాలక కూటమికి రాజకీయంగా ఇబ్బంది అనుకుంటే రైతులను, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి కేంద్రం వద్దకు వెళ్లాలి. ఢల్లీ పాలకుల మెడలు వంచి మిర్చి రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. ఒకసారి రైతు ఈ ధరకు పావు వంతు సరుకును అమ్మిన తరువాత మిగిలిన సరుకుకు ఎంత ధర పలుకుతుందో తెలియంది కాదు. ట్రేడర్లు అంతకన్నా తక్కువకే కొంటారు తప్ప ధరలు పెంచరు. నెలరోజుల గడువు ముగిసిన తరువాత మార్కెట్‌కు వచ్చే సరుకు పరిస్థితి ఏమిటన్న ఆలోచన కూడా చేయరంటే...వీరికి పంటలపై ఎలాంటి అవగాహన ఉందో తెలుసుకోవచ్చు. ఉదయం లేచింది మొదలు మార్కెట్ ఎకానమి సూత్రాలను వల్లించే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు మార్కెట్ ఒడిదుడుకులు, పంటల గురించి అవగాహన లేదనుకోవాలి. లాభాల పంటను, రైతులకు నష్టాల మంటను మిగల్చడం కాక మరోటి కాదు. ఆర్థికంగా రాష్ట్రం అనేక కష్టాలు ఎదుర్కుంటుంటే వర్కింగ్ కేపిటల్‌ను ఏర్పాటు చేసుకోవాలనడం, ఖర్చులో సగభాగాన్ని రాష్ట్రమే భరించాలని కేంద్రం షరతులు పెట్టడం మరింత దుర్మార్గం. ఇంత నిర్దయగా కేంద్రం వ్యవహరించినా, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పెదవి విప్పడానికి సైతం సిద్ధపడకపోవడం బాధాకరం! తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ తీరు, రైతులను ఆదుకనేలా లేదు. సొంతంగా పంటల కొనుగోలు విధానాలు అవలంబించాలి. గుంటూరు మిర్చి యార్డు నుండి చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇండోనేషియా, థారులాండ్‌లకు మిర్చి ఎగుమతులు అత్యధికంగా జరుగుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుండి 1.79 లక్షల టన్నుల మిర్చిని చైనా దిగుమతి చేసుకుంది. వీటి విలువ 4,123 కోట్ల రూపాయలు! అయితే, అమెరికాతో అంటకాగే విధానాల్లో భాగంగా చైనాతో పాటు పలు ఇతర దేశాలకు చేసే ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టింది. ఫలితంగా ఎగుమతుల మార్కెట్ భారీ స్థాయిలో క్షీణించి, నిల్వలు పేరుకుపోయాయి. రైతాంగం ఆందోళన నేపథ్యంలో చైనాతో ఆర్డర్లను పునరుద్ధరించడానికి రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు ప్రయత్నించినప్పటికీ కేంద్రం నుండి సానుకూల స్పందన రాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. సమగ్ర పంటల విధానం అవలంబించాలి. ఎగుమతులు దిగుమతులపై సమీక్షించాలి. అప్పుడే వ్యవసాయరంగం పురోగమించగలదు.

## మరోమారు వక్రబుద్ధి చూపించుకున్న పాకిస్థాన్




**జెనీవా వేదికగా కాశ్మీర్ ప్రజాస్వామ్యంపై గగ్గోలు**
**ధీటుగా తిప్పికొట్టిన భారత ప్రతినిధి**

న్యూఢిల్లీ :
అంతర్జాతీయ వేదికలపై తరచూ పాకిస్థాన్ భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కుతున్న పాకిస్థాన్‌కు మరోమారు భారత్ ధీటుగా బదులిచ్చింది. నోరు మూసుకునేలా చేసింది. దాని కుత్సిత బుద్ధిని బయటపెట్టింది. తాజాగా జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో దాయాది దేశం ఆరోపించింది. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అంతేకాక.. మాకు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో ఆ దేశం లేదని స్పష్టం చేసింది జెనీవాలో జరిగిన ఈ సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ న్యాయ, మానవ హక్కుల మంత్రి అజం నజీర్ తరార్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై భారత రాయబారి క్షితిజ్ త్యాగి దీటుగా స్పందించారు. 'కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమే. దశాబ్దాల తరబడి పాకిస్థాన్ ఉగ్రవాదం కారణంగా దెబ్బతిన్న ఆ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. మానవ హక్కుల ఉల్లంఘన, మైనారిటీలను హింసించడంతో సహా ప్రజాస్వామ్య విలువలను పాటించని దాయాది దేశం భారత్‌కు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో లేదు. ఆ దేశ వాక్చాతుర్యంలోనే కపటత్వం కన్పిస్తోంది. ఐరాస జాబితాలోని పలు ఉగ్రవాద సంస్థలకు ఆ దేశం ఆశ్రయం కల్పిస్తుంది. ప్రజాస్వామ్య పురోగతి, ప్రజలకు గౌరవం కల్పించడం వంటి వాటిపై భారత్ దృష్టిసారిస్తుంది. ఆ దేశం మాపై ఆరోపణలు చేయడం మానేసి.. తమ దేశంలోని ప్రజలకు సుపరిపాలనను అందించడంపై దృష్టిపెట్టాలి' అని త్యాగి పేర్కొన్నారు. ఇక, ఇటీవల చైనా అధ్యక్షతన జరిగిన భద్రతామండలి సమావేశంలోనూ పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీనికి సైతం భారత్ ఘాటుగా స్పందించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. ముందుగా దీనిని సరిదిద్దుకోవాలని సూచించింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**నేలచూపులు చూస్తున్న కొనుగోలుదారులు**
**ధరల పెరుగుదలతో**
**సామాన్యులకు అందుబాటులో లేని గోల్డ్**

న్యూఢిల్లీ, నినాదం:
బంగారం ప్రియులకు స్వల్ప ఊరట లభించింది. ఫిబ్రవరి నెల ప్రారంభం నుంచి భారీగా పెరిగాయి. అంతర్జాతీయంగా బంగారం ధరల్లో వృద్ధి చెందటం, ఆర్థిక సంక్షోభం, డాలర్ మారకంలో వచ్చిన మార్పులు లాంటి కారణాలు ఈ ధరల పెరుగుదలకు కారణమయ్యాయి. ఇక ఇప్పుడు గత రెండు రోజులుగా గోల్డ్ రేట్స్.. నేలచూపులు చూస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంపై రూ. 280 మేరకు తగ్గగా.. 22 క్యారెట్ల బంగారం రూ. 260 మేరకు తగ్గింది. అటు వెండి ధరలు కూడా బంగారం బాట పట్టాయి. రెండు రోజుల్లో సుమారు రూ. 3100 మేరకు తగ్గింది. అయితే ధరలు పెరిగినప్పుడు ఉన్న దూకుడు తగ్గుదలలో మాత్రం కానరావడం లేదు. దీంతో సామాన్య ప్రజలు బంగారం వైపు చూడడం మానేశారు. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 87,810 ఉండగా.. 22 క్యారెట్ల తులం బంగారం రూ. 80,490గా ఉంది. అలాగే విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం రూ. 87,810 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 80,490 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల విషయాని కొస్తే.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కేజీ వెండి ధర రూ. 1,05,900గా ఉంది. చెన్నైలో కూడా ఇదే రేటు కొనసాగుతోంది. అటు ముంబై, ఢిల్లీ, కోల్‌కతాలో కిలో వెండి రూ. 97,900గా ఉంది.పేద, సామాన్యులకు బంగారం ధరలు అందుబాటులో లేకుండా పోవడంతో పసిడికి డిమాండ్ పడిపోతోంది. దీంతో దిగుమతులు సగానికి తగ్గనున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి.

**ఈ ఏడాది ఫిబ్రవరిలో బంగారం దిగుమతులు 15 టన్నులకు పరిమితం కానుందని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది.**

ఏడాది క్రితం నాటి దిగుమతులతో పోల్చితే 85 శాతం క్షీణించి.. 20 ఏళ్ల నాటి కనిష్ట స్థాయికి పడిపోవచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది జనవరిలోని 30-35 టన్నుల దిగుమతులతో పోల్చితే దాదాపుగా సగానికి క్షీణించొచ్చని విశ్లేషించింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో సోమవారం ఔన్స్ ధర రికార్డ్ స్థాయిలో 2,956 డాలర్లకు ఎగిసింది. అధిక ధరల కారణంగా డిమాండ్ భారీగా తగ్గింది. అమెరికా వాణిజ్య సుంకాల దాడికి తోడు ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక ఆందోళనలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ భారీగా క్షీణించి పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. 2025 జనవరిలో బంగారం దిగుమతులు 30-35 టన్నులకు పడిపోయి.. ఆరు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోద య్యాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత నెలలో డిమాండ్ మరింత సన్నగిల్లిందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. దేశీయంగా డిమాండ్ తక్కువగా ఉండటం, రికార్డు స్థాయిలో పెరిగిన



ధరల కారణంగా ఈ నెలలో బంగారం దిగుమతులు 50 శాతం తగ్గొచ్చన్నారు. దేశంలో వివాహాల సీజన్ కొనసాగుతున్నప్పటికీ డిమాండ్ తక్కువగానే ఉందన్నారు. ధరలు పెరగక ముందు కొన్ని బ్యాంక్‌లు దిగుమతి చేసుకున్న బంగారాన్ని తిరిగి అమెరికాకు పంపిస్తున్నాయన్నారు. దీంతో అధిక రాబడులను పొందుతున్నా యన్నారు. భారత్‌లోని ఆభరణాల తయారీదారుల కోసం టోకుగా ఒక్క ఔన్స్‌పై 23 డాలర్ల తగ్గింపును అందిస్తోన్నాయన్నారు. గతేడాది దీర్ఘకాలంగా అస్థిరంగా ఉన్న ధరలు.. నవంబర్‌లో అకస్మాత్తుగా తగ్గినప్పటికీ.. తిరిగి ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. ట్రంప్‌తో ప్రపంచ దేశాల్లో అనిశ్చిత్తి నెలకొనడంతో సురక్షిత పెట్టుబడి కోసం బంగారంపై సెంట్రల్ బ్యాంక్‌లు, బులియన్ వర్తకులు పెట్టుబడులు పెంచారు. దీంతో రెండు, మూడు నెలల్లోనే బంగారం ధరలు 14 శాతం మేర పెరిగాయి. దేశీయంగా బుధవారం 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.270 తగ్గి రూ.87,970 వద్ద నమోదయ్యింది. 22 క్యారెట్ల ధర రూ.250 తగ్గి రూ.80,650 వద్ద ముగిసింది. వచ్చే నెలలో 10 గ్రాముల ధర రూ.87,300 నుంచి 89,000 వరకు చేరొచ్చని కూడా భావిస్తున్నారు.

## నేడు అసెంబ్లీ ముందుకు ఎపి బడ్జెట్

**తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న కేశవ్**
**సూపర్ సిక్స్ పథకాలపై సర్వత్రా ఆసక్తి**

**అమరావతి, నినాదం:**
ఏపీ బడ్జెట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. 28న శుక్రవారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. ఇప్పటికే వివిధ శాఖలతో ఆయన సమీక్షించారు. తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌కు ముఖ్య లక్ష్యం రాష్ట్ర వృద్ధి రేటు 15 శాతం సాధించడం, 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడమే. ఇందుకోసం మూలధన వ్యయాన్ని పెంచుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇకపోతే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ముందుకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. అలాగే హామీలను అమలు చేస్తామని సిఎం చంద్రబాబు కూడా ప్రకటించారు. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బడ్జెట్‌లో ముఖ్య ప్రాధాన్యత పొందనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం అన్నవి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తమ పథకాల అమలుకు తగినంత నిధులు కేటాయించడమే కాకుండా, వాటి ఆర్థిక ప్రభావాన్ని సమీక్షించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0, సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ కీలకమైనవి. వీటిలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు. మరికొన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఈ హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా, సంక్షేమ పథకాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో రూ.60,000 కోట్ల వ్యయంతో అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రూ.30,000 కోట్ల పైగా రుణాలకు హామీ తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సందర్భంగా దీనిపై మరింత స్పష్టత ఇవ్వనుంది. ఆర్థిక శాఖకు 28 శాఖల బడ్జెట్ సమీక్షలు పూర్తి కావడంతో, మంత్రులంతా తమ శాఖలకు అధిక నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మాత్రమే రూ.37,000 కోట్లు కోరగా, ప్రభుత్వం రూ.27,000 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ పూర్తి స్థాయి బడ్జెట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరిచేలా, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులకు సమతుల్యత కల్పించేలా ఉండబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## సర్వదేవతా వ్రతాల పూజలకు ఉద్దిష్టం ఫాల్గుణం..

**శ్రీమహావిష్ణువుకు ఇష్టమైన మాసాల్లో ఫాల్గుణం ఒకటి. పూర్ణిమ తిథిలో చంద్రుడు పూర్వ ఫల్గుణి లేదా ఉత్తర ఫల్గుణి నక్షత్ర సమీపంలో సంచరిస్తే, ఆ మాసాన్ని 'ఫాల్గుణి'గా పరిగణిస్తారు. ప్రధానంగా విష్ణు ప్రీతికరం అంటోంది భాగవతం. చైత్రాది మాసాల క్రమంలో చిట్ట చివరిది ఫాల్గుణం. ఇంతకు ముందు పదకొండు నెలల్లో చేసిన దేవతా పూజలు, వ్రతాలు ఈ చివరి మాసంలో మరో సారి ఆచరించడం విశేషం. అందుకే సర్వ దేవతా వ్రత సమాహారంగా, సర్వవ్రత సింహావలోకనంగా కనిపిస్తుంది ఫాల్గుణ మాసం.**





ఫాల్గుణ మాసంలో ప్రతి తిథికీ ఒక ప్రత్యేకత ఉంది. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నుంచి పన్నెండు రోజులు పయోవ్రతం ఆచరించి మహా విష్ణువుకు క్షీరాన్నం నివేదిస్తే అభీష్ట సిద్ధి కలుగుతోందని భాగవత పురాణం వివరిస్తోంది. అదితి పయోవ్రతం ఆచరించి వామనుడిని పుత్రుడిగా పొందింది. విష్ణు పూజకు 'పయోవ్రతం' విశిష్టమైంది. దీన్ని శుద్ధ పాడ్యమి నాడు ప్రారంభించి పన్నెండు రోజుల పాటు కొనసాగిస్తారు. సమీపంలోని నదుల్లో స్నానమాచరించి, సూర్యుడికి అర్ఘ్యమిచ్చి, విష్ణువును షోడశోపచారాలతో పూజించి, పాలను నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. పయస్సు అంటే పాలు. అదితి ఈ వ్రతం ఫలితం వల్లే వామనుడు జన్మించాడట.

హరిహరసుతుడు అయ్యప్ప స్వామి, పాలకడలి నుంచి లక్ష్మీ దేవి ఇదే మాసంలో జన్మించారు.

ఇక మహాత్ములైన శ్రీకృష్ణ చైతన్యులు, రామకృష్ణ పరమహంస, స్వామి దయానంద సరస్వతిలు జననం కూడా ఈ మాసంలోనే జరిగింది. అర్జునుడి జన్మ నక్షత్రం కూడా ఇదే కాబట్టి 'ఫల్గుణ' అనే పేరుంది. కురు పాండవుల్లో కొందరు ఫాల్గుణ మాసంలో జన్మించినట్లు చెబుతారు. ఫాల్గుణ బహుళ అష్టమినాడు ధర్మరాజు, ఫాల్గుణ శుద్ధ త్రయోదశి రోజున భీముడు, దుర్యోధనుడు, దుశ్శాసనులు జన్మించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి.

లక్ష్మీ నారాయణులు, పార్వతీ పరమేశ్వరుల్ని శుద్ధ తదియనాడు పూజించి నైవేద్యం సమర్పిస్తారు. ఈ మాసంలో రెండు రోజులు వినాయకుణ్ని ఆరాధిస్తారు. శుక్ల పాడ్యమి, చతుర్థినాడు అవిఘ్న, పుత్ర గణపతి వ్రతాల్ని ఆచరిస్తారు. శుద్ధ ద్వాదశి పయోవ్రతానికి చివరిరోజు. ఈ రోజున నరసింహస్వామిని పూజిస్తారు.

దివ్యౌషధంగా భావించే ఉసిరిని శుద్ధ ఏకాదశినాడు పూజించి, ఆ చెట్టు వద్దనే 'అమలక ఏకాదశి' వ్రతం నిర్వర్తిస్తారు. దీన్ని 'అమృత ఏకాదశి' గా పరిగణిస్తారు. మదురైలోని మీనాక్షీ సుందరేశ్వరుల కల్యాణం రోజు ఇది. అందుకే శివపూజ చేస్తారు. వసంత పంచమి నుంచి ఫాల్గుణ పూర్ణిమ ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుంది. కనువిందు చేస్తుంది.

చలి పూర్తిగా తగ్గదు. నులివెచ్చదనం ప్రాణానికి హాయి కలిగిస్తుంటుంది. ఫాల్గుణ మాసంలో అతి ముఖ్యమైంది వసంతోత్సవం. ఇది కాముని పండుగ, హోలికా పూర్ణిమ, కామ దహనం పేరుతో ప్రఖ్యాతి చెందింది. ఈ పర్వదినాన శివుడు, మన్మథుడు, కృష్ణుడు, లక్ష్మీ దేవి పూజలందు కుంటారు. ఫాల్గుణ మాసంలో పూర్ణిమ రోజున హోళీ పండుగను నిర్వహిస్తుంటారు. ఈ పూర్ణిమ శక్తితో కూడినది. ఏ సంవత్సరమైనా పూర్ణిమ, ఉత్తర ఫల్గుణి కలిసి వస్తే ఆ రోజున మహాలక్ష్మి ని షోడశోపచారాలతో ఆరాధించి లక్ష్మీ అష్టోత్తర శతనామాలు కనకధారా స్తోత్రాలను పారాయణం చేయడం మంచిది. హోళి రోజున లక్ష్మీ దేవిని ఆరాధిస్తే సమస్త శుభములు కలుగుతాయని పెద్దలవాక్కు. కొన్ని దక్షిణాది ఆలయాలలో ఫాల్గుణ పూర్ణిమను చాలా గొప్పగా చేస్తారు.

ఫాల్గుణ బహుళ పాడ్యమినాడే రావణుడితో యుద్ధానికి వానర సైన్యాన్ని వెంటబెట్టుకొని శ్రీరాముడు లంకకు వెళ్లాడు. చవితినాడు 'సంకట గణేశ' వ్రతం ఆచరిస్తారు. బహుళ అష్టమి నాడు సీతాదేవి భూమి నుంచి ఆవిర్భవించింది. ఫాల్గుణంలో గోదానం, ధనదానం, వస్త్రదానం, గోవిందుడికి ప్రీతి కలిగిస్తాయని శాస్త్రవచనం. అందుకే ఆ రోజున రామాయణాన్ని చదివి, సీతా రాముల్ని కొలుస్తారు.

ఫాల్గుణ బహుళ ఏకాదశినాడు రావణ కుమారుడు ఇంద్రజిత్తు, లక్ష్మణుడు మధ్య ప్రారంభమైన సమరం త్రయోదశి దాకా కొనసాగింది. రావణ బ్రహ్మను శ్రీరాముడు అమావాస్య రోజు వధించాడు. బహుళ అమావాస్య నాడు పితృదేవతలకు పిండప్రదానం చేసి, అన్నదానం చేస్తారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల..**
**9440595494**

## ముగిసిన మహాకుంభ మహోత్సవం

**శివరాత్రి స్నానాలతో కుంభమేళాకు ముగింపు**
**నభూతో..న భవిష్యత్ అన్న చందంగా సాగిన క్రతువు**

ప్రయాగరాజ్, నినాదం: మహాకుంభమేళా సంబరం ముగిసింది. అనూహ్యంగా ప్రపంచమంతా భారత్ వైపు చూసేలా ఈ ఆధ్యాత్మిక క్రతువు సాగింది. కోట్లాదిమంది హాజరై పుణ్యస్నానాలు చేసిన ఇతివృత్తం గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పవచ్చు. ఓ రకంగా ఇది న భూతో..న భవిష్యత్ అన్న తీరుగా సాగింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా మహాఘట్టం బుధవారంముగిసింది. జనవరి 13న మొదలైన ఈ మహాకుంభమేళా.. మహా శివరాత్రి పర్వదినంతో ముగిసింది.. చివరి రోజున భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మహాకుంభమేళాలో మహాశివరాత్రి రోజున 2.5 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.. ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున 45 రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో ఇప్పటివరకు 65 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్టు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.. ఏడు శైవ అఖారాలకు, మహాకుంభ్-2025 బుధవారం నాడు గొప్ప ఊరేగింపుల తర్వాత కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలతో మహాశివరాత్రి నాడు ముగిసింది.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**.ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానం చేరుకోవాలని తమ తల్లిదండ్రులకు పుట్టిన బిడ్డకు మంచి పేరు తీసుకురావాలని మహబూబ్ నగర్ మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ ను మహబూబ్ నగర్ పట్టణం లోని ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తో కలిసి ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఎమ్మెల్యే మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఉన్నారని, అందుకే తన సొంత నిధులతో మహబూబ్ నగర్ నియోజకవర్గంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నారని ఆయన చెప్పారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దూరదృష్టితో ఆలోచించి పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందిస్తున్నారని వీటిని విద్యార్థులు ఉపయోగించి మంచి ఫలితాలు సాధించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఓ బాలు యాదవ్, నాయకులు హన్మంతు, శివశంకర్, రామాంజనేయులు, చర్ల శ్రీనివాసులు, జి.రాములు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన వెళ్లి ఆదివాసి బిడ్డలకు అండగా...



**సత్తుపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** సరైన రవాణా సౌకర్యం కూడా లేని అటవీ ప్రాంతాల్లో అశ్వరావుపేట మండలం గుంటి మడుగు ఒకటి. ఆ గ్రామానికి సమీపంలో రమణక్కపేట గిరిజన గ్రామ కాలనీలో పేదరికంతో బాధపడుతున్న పలు ఆదివాసి కుటుంబాలను సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకొళ్ళ సుధారాణి గురువారం నాడు సందర్శించారు. ఈ ప్రాంతానికి తెల్లవారు జామునే చేరుకొని నిత్యావసరాలు అందించారు. బియ్యంతో పాటు, నిత్యావసరసరుకులు అందచేశారు. వారి పిల్లలు పేదరికం వల్ల పోషకాహార (ఐరన్ ) లోపంతో బాధపడకుండా వివిధ రకాల పండ్లు, పల్లి ఉండలు, సున్ని ఉండలు అందించారు. వారికి ఆరోగ్య సూచనలు, సలహాలు అందించారు.

## పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు



**వైరా, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైరా మండలం 122వ బూత్ ని సందర్శించిన బిజెపి నాయకులు తాంధ్ర వినోద రావు దేవికి వాసుదేవరావు సన్నె ఉదయ్ ప్రతాప్ భూక్య శ్యామ్ రాథోడ్ నెల్లూరి కోటేశ్వరరావు చావా కిరణ్ వేల్పుల సుధాకర్ మరియు వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ దుందుకూరి కార్తీ ఏపూరి శ్రీనివాస్ కోసూరు గోపాలకృష్ణ దోసపాటి కళ్యాణ్ ఓర్సు శ్రీను పల్లె పోగు వెంకటేష్ యాదవ్ దోస్పాటి కళ్యాణ్ చింతనిపు రామారావు చెరుకూరు కృష్ణారావు రంగు రమేష్, వల్లెపు అనిల్, కూరగాయలు దిలీప్, వాంకుడోత్ శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 100% పోలింగ్



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** ఖమ్మం, నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆళ్లపల్లి మండలంలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగాయి. ఎమ్మెల్సీ ఓటింగ్ 100% పోలింగ్ నమోదయింది. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ నిర్వహించారు.

## మల్లిఖార్జున స్వామి.. ప్రజలందరినీ చల్లంగా కాపాడు..

**.ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక, కేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కార్యక్రమంలో భాగంగా గురువారం రుద్రాభిషేకం, స్వామివారి కల్యాణ మహోత్సవం, గౌరైపోతుల రథోత్సవం, అగ్నిగుండం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిమాన్విత మల్లికార్జున స్వామి చల్లని చూపు, కరుణా కటాక్షాలతో ప్రజలందరికీ చల్లంగా చూడాలన్నారు. అనంతరం స్థానికంగా గల నల్ల పోచమ్మ దేవాలయంను సందర్శించిన ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక, కేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, కాలే నగేష్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, బాల మల్లేష్, ఎల్.కె.నర్సింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే మా లక్ష్యం

**.ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**





**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపి ప్రతి ఒక్కరికి అభివృద్ధి పలాలను అందించడమే తమ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి . మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మదనపురం మండలం దంతనూర్ గ్రామంలో రూ.78 లక్షల నిధులతో డ్రైనేజీ పనులు, సిసి రోడ్ల పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని ,గ్రామాల అభివృద్ధికి సంబంధించిన నిధులను కాళేశ్వరానికి మళ్ళించి, లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే సంవత్సరానికి కూలిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందన్నారు, బిఆర్ఎస్ పదేళ్ల పాలన లో దంతనూరు గ్రామంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, గ్రామాలలో అభివృద్ధి పడకేసిందన్నారు. ఒకవైపు బిఆర్ఎస్ చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు 78 లక్షల నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని తెలియజేశారు. అనంతరం పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

### శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న..

## డిప్యూటీ సీఎం దంపతులు



**వైరా, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క దంపతులు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దంపతులు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు అందజేసిన బట్టి విక్రమార్క దంపతులు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శివపార్వతుల కళ్యాణం జరిపించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ కార్యక్రమం లో నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వరావు, పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్,శీలం వెంకట నర్సిరెడ్డి,నూతి సత్యనారాయణ,దొడ్డ పుల్లయ్య, బాలాజీ నాయక్,మల్లు రామకృష్ణ,పమ్మి అశోక్,అడుసుమల్లి గణేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు..

## చర్యలు చేపట్టాలి



**.అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జారె**

**దమ్మపేట, ఫిబ్రవరి 27( నినాదం న్యూస్):** మండల పరిధిలోని సుధాపల్లి గ్రామం పాల్వంచ ప్రధాన రహదారిపై పలు చోట్ల అర్ అండ్ బి వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్పీడ్ హంప్స్ (స్పీడ్ బ్రేకర్స్) ను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం పరిశీలించారు. ఈ క్రమంలో అర్ అండ్ బి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ ప్రధాన రహదారులపైనే కాకుండా నియోజకవర్గంలో ఉన్న పలు సాధారణ రహదారులకు కూడా స్పీడ్ హంప్స్ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, దేవాలయాలు, ప్రమాదకర మూలమలుపుల వద్ద స్పీడ్ హంప్స్ తప్పకుండ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. అదేవిధంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## వనం నుంచి జనంలోకి పోతురాజు





- గద్దెలపై కొలువుతీరిన వనదేవతలు
- దేవత మూర్తులను దర్శించుకున్న భక్తులు
- డోలు వాయిద్యాలతో మార్మోగిన జిన్నెలగూడెం

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల జిన్నెలగూడెం గ్రామంలో పోతురాజు దేవుడి జాతర మంగళవారం మండె మెలిగి జాతర ప్రారంభమైంది. బుధవారం రెండో రోజు వన దేవతలు వచ్చే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం భక్తుల కోరెక్కలు తీర్చేందుకు పోతురాజు వన దేవతలు వనం నుంచి జనంలోకి వచ్చారు. గురువారం దేవతను చిన్న గుట్ట నుంచి గుడికి చేర్చగా.. వన దేవతలను (పసుపు, కుంకుమ, భరణి) ని ఆలయ పూజారులు సుతారి పార్వతి వడ్డెలు, భక్తులు గిరిజన ఆచార సంప్రదాయాలతో తీసుకొస్తున్న క్రమంలో ఆలయ ప్రాంగణ మార్గమధ్యలో వన దేవతలను ఎదుర్కోలు వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో వన దేవతలకు నీరు ఆరపోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుంచి జనసంద్రంలో వన దేవతలను ఆదివాసి సంప్రదాయాలు, డోలు వాయిద్యాలు, నృత్యాలు, శివ శక్తుల నడుమ తీసుకొస్తున్న క్రమంలో ఆలయ ద్వారం వద్ద భక్తులు, నీరు ఆరపోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుంచి వన దేవతలు ఆలయం వద్దకు రాగానే పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదర్శనలు చేసి వన దేవతలను భక్తులు దర్శించుకున్నారు. వనదేవతలను భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రి 12 గంటలకు గంగ స్నానం, శుక్రవారం దేవుడికి మొక్కుబడులు చెల్లించుట. వన దేవతల ప్రవేశంతో జిన్నెలగూడెం డోలు వాయిద్యాలతో మార్మోగింది.

## కాకతీయ పురస్కారం అందుకున్న స్విమ్మర్ రాజు



**వరంగల్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )కాకతీయ పురస్కారం అందుకున్నారు. హనుమకొండ, బాలసముద్రం, హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కళా రాజధాని, చారిత్రక ఓరుగల్లు కేంద్రంగా ఆధ్యాత్మిక, సంస్కృతిక, కాకతీయ కళవైభవాలను ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశంతో గత 5 సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన ఆధ్యాత్మిక సంస్కృతిక సమ్మేళనంలో కాకతీయ సామ్రాజ్యం, శివ తత్వానికి ప్రతీక, ప్రతిష్టాత్మకమైన "కాకతీయ పురస్కారం" ను వివిధ రంగాలలో ప్రతిభను కనపరుస్తూ, సమాజంలో ఆదర్శంగా ఉంటూ, స్ఫూర్తి నింపుతూ మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేస్తున్న వారికి " కాకతీయ పురస్కారం " పేరు మీద అవార్డ్స్ అందిస్తున్నారు. వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్ రిజర్వు (ఏ.ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). గత 20 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాడు. ఈసందర్భంగా స్విమ్మర్ రాజు మాట్లాడుతూ స్వయంగా 36సార్లు రక్తదానం చేయడం, తలసేమియా చిన్నారుల కోసం 64 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,834 మందికి ఉచితంగా రక్తం అందించడం, 5రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం, దీనితోపాటు అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛ - భారత్, కరోనా (కోవిడ్ - 19) కష్టకాలంలో 235 మందికి ప్లాస్మాదానం చేయడం, వృద్ధాశ్రమలకు ఆర్థిక సహాయం, జాతీయస్థాయి స్విమ్మింగ్ క్రీడలలో పాల్గొని, 2009 సంవత్సరంలో స్పోర్ట్స్ కోటాలో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి, పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తూనే, రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలు స్విమ్మింగ్ విభాగంలో 7 పతకాలు సాధించడం జరిగింది. నాకు సామాజిక సేవా , క్రీడా విభాగంలో ఈ పురస్కారం రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా " కాకతీయ పురస్కారం - 2025 " ను ప్రత్యేకంగా నా యొక్క భార్య " కన్నె మమత " తో ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, పురుషోత్తంకు, ఇండస్ ఫౌండేషన్ టీం సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, నా యొక్క గురువులకు, వరంగల్ పోలీస్ శాఖ వారికి, రక్తదాతలకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### నేడు ఇంటర్ వార్షిక పరీక్షలపై..

## సన్నాహక సమావేశం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** ఇంటర్ వార్షిక పరీక్షలు 2024-25 నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ అధికారుల సన్నాహక సమావేశం శుక్రవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి తిరుమలపూడి రవికుమార్ తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపర్‌ఇంటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్‌ల విధులు కేటాయించబడిన అధ్యాపకులు సమావేశానికి అందరూ సకాలంలో హాజరుకావాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతి పంటలను పరిశీలించిన ఐటిడిఏ పిఓ



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో గురువారం భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ పర్యటించి కృషి విజ్ఞానం డైరెక్టర్లు రైతులతో ముఖాముఖి చర్చించి ప్రకృతి వ్యవసాయం పద్ధతి పంటలను పరిశీలించారు. తదనంతరం ఆళ్లపల్లి మండలం ఏజెన్సీ గిరిజన ప్రాంతం అయినప్పటికీ రాయపాడు గ్రామ కొందరు ఆదివాసి గిరిజన మహిళలు అటవీ ఉత్పత్తులపై ఆధారపడి ఉంటారు. కనుక వారు సేకరిస్తున్న అటవీత్పత్తులు ఇప్పపువ్వు, ఇప్ప పలుకులు సేకరించి మిల్లు పట్టించేందుకు సుదూర ప్రాంతం కొత్తగూడెం,ఇల్లందు వెళ్లాల్సి వస్తుందని పిఓ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ఎఫ్ పిఓ కృషి విజ్ఞానం ద్వారా ఆయిల్ మిల్లును మంజూరు చేస్తామని, రాయపాడు గ్రామంలో సాగునీటికి ఇబ్బంది పడుతున్నామని రైతులు తెలపగా చిన్న చిన్న చెక్ డ్యాం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని వారు అన్నారు. ప్రకృతి వ్యవసాయం వరిలో వెదజల్లే పద్ధతులు కారం, పొడి పట్టేందుకు కృషి విజ్ఞానం ఇచ్చిన మిల్లు చిన్నది కావడంతో ఇబ్బంది పడుతున్నామని రైతులు చెప్పడంతో అదనంగా ఇంకో మిల్లు కృషి విజ్ఞానం ద్వారా ఇస్తామని ఐటిడిఏ పిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞానం ఏపీవో ఉదయ్ భాస్కర్, కృషి విజ్ఞానం చైర్మన్ పెండకట్ల పాపారావు, వైస్ చైర్మన్ ఊరికే మరియమ్మ, డైరెక్టర్ నాగేశ్వరరావు, శ్రీను, బుచ్చయ్య, వెంకటమ్మ, రైతులు విశ్వనాథం, ఎర్రయ్య, సత్యం,సమ్మయ్య, సుధీర్, రాజేందర్, వెంకటేశ్వర్లు, రమేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఓటు వేసేందుకు క్యూ లైన్‌లో బారులుతీరిన పట్టభద్రులు
- ఓట్లు వేసిన గ్రాడ్యుయేట్లు 71 శాతం, టీచర్లు 84 శాతం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భీమదేవరపల్లి మండలంలోని 490 పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్సాహంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉదయం పోలింగ్ ప్రారంభం నుండి పట్టబద్రులు ఓటు వేసేందుకు ఆసక్తి కనబరిచి క్యూలైన్లలో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 606 మంది, మహిళలు 361 ఓట్లతో 967 ఓట్లు పోలయ్యాయి. మండలంలో మొత్తం 1364 ఉండగా 71 శాతం పట్టభద్రులు ఓట్లు వేశారు. టీచర్ల ఎమ్మెల్సీ 53 ఓట్లు ఉండగా 45 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 84శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ సమయం ముగియడంతో క్యూలో నిలబడి ఉన్న పట్టభద్రులకు టోకెన్లు పంపిణీ చేసి 6 గంటల వరకు ఓటు వేసే అవకాశం కల్పించారు అధికారులు.

## లోక్ అదాలత్ వినియోగించుకోండి

**.ముల్కనూర్ ఎస్సై సాయిబాబు**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశమని ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు. మార్చి 3 నుంచి మార్చి 8 వరకు లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కొట్టుకున్న, తిట్టుకున్న, భూతగాదాలు, యాక్సిడెంట్ వంటి క్రిమినల్, సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ముల్కనూరు ఎస్సై సాయి బాబు 87126 85131, ఏఎస్ఐ సంపత్ 96662 52417, హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి 98495 50936, హెడ్ కానిస్టేబుల్, నాగేశ్వర్ రావు 9666916168, హెడ్ కానిస్టేబుల్ శంకర్ 77802 32753, రైటర్ మోహన్ బాబు 9440052228, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అనిల్ 9666187800, 9381200193 సంప్రదించవచ్చు అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



- **కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు కలిగిన ఓటర్లు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 92.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 9 మండల కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 09 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడంతో పాటు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను పరిశీలించారు.

జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగుతున్న సరళిని కలెక్టర్ తో పాటు అదరపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. ములుగు మండలంలో 193 ఓట్ల గాను 180 మంది, వెంకటాపూర్ లో 40 మంది ఓటర్లకు గాను 35 మంది, గోవిందరావుపేట్ మండలంలో 108 ఓట్లకి గాను 102, తాడ్వాయి మండలంలో 65 ఓట్లు గాను 58 ఓట్లు పోలయ్యాయి. ఎటునాగారం మండలంలో 46 ఓట్ల గాను 44, కన్నాయిగూడెం మండలంలో 19 ఓట్లగాను 18, మంగపేట మండలంలో 95 ఓట్ల గాను 88, వాజేడు మండలంలో 33 ఓట్ల గాను 31 ఓట్లు, వెంకటాపురం మండలంలో 29 ఓట్ల గాను 27 ఓట్లు నమోదయ అని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఘంటా



**నర్సంపేట, ఫిబ్రవరి 27(నినాదం) :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట పట్టణ పోలింగ్ కేంద్రాల వద్ద టీయూపీఎస్ , బిజెపి శ్రేణులను కలిసి ఓటింగ్ శాతాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు గురువారం పరిశీలించడం జరిగింది.పట్టణంలోని కేంద్రాల వద్ద ఓటర్ల ను అడిగి తెలుసుకోవడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం 12 గంటల వరకు 46.81% ఓటింగ్ నమోదు కాగా, వందశాతం ఓటింగ్ పెంచే విధంగా కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం బిజెపి జిల్లా అధ్యక్షులు రవికుమార్ చేశారు.. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జిలు కట్ల రామచందర్ రెడ్డి, గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొంపెల్లి రాజేందర్, ఠాకూర్ రవీందర్ సింగ్( చిన్న ),బీజేవైఎం నియోజకవర్గం నాయకులు జూలూరి మనీష్ గౌడ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి,బాల్నే జగన్,నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు కాసుల నాగేంద్రబాబు ఠాకూర్ విజయ్ సింగ్,రాము, మదన్, పొనుగోటి రవీంద్రచారి,ప్రభాకర్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, పోలు సత్యం తదితరులు పాల్గొన్నారు.ల

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వెంకటాపూర్ రామప్ప మండలం నర్సాపూర్ గ్రామంలో గురు వారం బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అబ్బ గోపాల్ రెడ్డి నానమ్మ అబ్బ రాజమ్మ శతాధిక వృద్ధురాలు మృతి చెందగా ఆమె కుటుంబాన్ని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి. గోవింద్ నాయక్, వెంకటాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డిలు పరామర్శించారు. అలాగే గ్రామానికి చెందిన సొల్లేటి నర్సిరెడ్డి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి అంతిమయా త్రలో వారు పాల్గొన్నారు. వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ శాఖ సంఘం అధ్యక్షులు కాసర్ల కుమార్, జిల్లా సీనియర్ నాయకులు అశోక్, చంటి భద్రయ్య, పి. వీరమల్లు గౌడ్, మహమ్మద్ అలీ మియా, చిగురు దేవేందర్, గాజుల శ్రీనివాస్, వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, మాజీ ఎంపిటిసిలు దగ్గు ప్రభాకర్ రావు, సోషల్ మీడియా వారియర్స్ చిగురు దేవేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాటి రాములు మృతి బాధాకరం



**చింతపల్లి, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి రాములు మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్ అన్నారు. గురువారం రోజున వింజమూరు గ్రామంలో గార్లపాటి రాములు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాగిళ్ల బాలయ్య, ఆరెకంటి పాపయ్య, ఆరెకంటి జంగయ్య, ఆరెకంటి రామకృష్ణ, ఆరెకంటి రాధాక్రిష్ణ, ఆరెకంటి భార్గవ్ అరేకంటి మురళీ, ఆరెకంటి విజయ్, కర్నాటి లక్ష్మయ్య ,పందుల సత్తయ్య, ఆరెకంటి శ్రీను, ఆరెకంటి యాదగిరి, గార్లపాటి జగన్ ,కోటమర్రి బాబు, కర్నాటి శంకర్, ఆరెకంటి పృథ్వీరాజ్, ఆరెకంటి అంజి , కర్నాటి శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో

## ప్రమాదంలో కార్మికుల ప్రాణాలు

- **మంత్రులకు పర్యాటక కేంద్రంగా మారిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్**
- **టన్నెల్ సందర్శనకు అనుమతి నిరాకరణ రోడ్డుపై బైఠాయించిన మాజీ మంత్రులు**





**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద స్థలిని పరిశీలించడానికి వెళ్లిన బీఆర్ఎస్ బృందాన్ని గురువారం పోలీసులు అడ్డుకోవడంతో మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ లక్ష్మారెడ్డి లు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో అమాయకులైన 8మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని, వారి పట్ల కుటుంబ సభ్యులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు టన్నెల్ లో చిక్కుకొని 6రోజులు గడుస్తున్న సహాయక చర్యలు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాన్ని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సహాయక చర్యల కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్, రైల్వే, సింగరేణి, నేవి బృందాలు అక్కడికి చేరుకున్న వాటిని సమన్వయం చేసే తెలివి తేటలు, సామర్థ్యం ప్రభుత్వంతో లేకపోవడంతో ఆ బృందాలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఉత్తమ కుమార్ మాటలు సిగ్గుచేటని, తమ నిస్సహాయతను బీఆర్ఎస్ పార్టీపై ఉత్తమ్ తెలపడాన్ని నిరంజన్ రెడ్డి ఖండించారు. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ పనులు బీఆర్ఎస్ చేపట్టలేదని మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పాలనలో 3300 మీటర్లు తవ్వితే మా హాయాంలో కరోన వచ్చిన 3600మీటర్ల టన్నెల్ సమర్థవంతంగా కేసీఆర్ త్రవించారని అన్నారు. మంత్రులు రోజు ఉదయం, సాయంత్రం అక్కడికి వచ్చి కేవలం ప్రెస్ మీట్లకు హాజరై ఒక పర్యాటక కేంద్రానికి వచ్చినట్లు రావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కార్మికుల ప్రాణాలు కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్న ఎన్.డి.ఆర్.ఎఫ్, రైల్వే, నేవి, సింగరేణి బృందాలను, వారు చేపడుతున్న చర్యలను నిరంజన్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ప్రాణాలు కాపాడాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు

## చెట్టును ఢీ కొన్న కారు

- **ప్రమాదంలో వ్యాపారి మృతి**
- **దైవ దర్శనం కై వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన సంఘటన**
- **మండల కేంద్రంలో విషాదం**





**మంగపేట, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** జిల్లాలోని తాడ్వాయి – పస్రా మధ్య అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టడంతో మంగపేట మండల కేంద్రానికి చెందిన కిరాణం వ్యాపారి బొల్లా ప్రసాద్ (45) మృతి చెందగా కారులో ఉన్న మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు. మంగపేట మండల కేంద్రానికి చెందిన కిరాణం వ్యాపారి బొల్లా ప్రసాద్ తన మిత్రులతో కలిసి బుధవారం రాత్రి 9 గంటలకు ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు వెళ్లారు. అనంతరం రామప్ప నుండి తిరిగి వస్తున్న క్రమంలో తాడ్వాయి సమీపంలో ఎదురుగా వస్తున్న ఇసుక లారీని తప్పించబోయి కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టింది. దీంతో కారు డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ సంఘటన స్థలంలో అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న సిద్దంశెట్టి శ్రీనివాస్, రామసుబ్బశర్మ, వెంకటేష్ లకు గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న తాడ్వాయి పోలీసులు ప్రసాద్ మృతదేహాన్ని, గాయపడ్డ సిద్దంశెట్టి శ్రీనివాస్, రామసుబ్బశర్మ, వెంకటేష్ లను 108 వాహనం ద్వారా ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన బొల్లా ప్రసాద్ కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మహా శివరాత్రి పండగ పూట జరిగిన విషాద సంఘటనలో వ్యాపారి బొల్లా ప్రసాద్ మృతి చెందడంతో ప్రసాద్ కుటుంబంతో పాటు మంగపేట వర్తక సంఘం సభ్యులలో విషాదం నెలకొంది. బొల్లా ప్రసాద్ మృతికి సంతాపంగా మండల కేంద్రంలోని దుకాణాలను గురువారం స్వచ్ఛందంగా మూసివేశారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్




**ములుగు ప్రతినిధి, (నినాదం) :** వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గురువార%శీ% జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసినందున సిబ్బంది బ్యాలెట్ బాక్స్ సీలఖ వేయు విధానాన్ని పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని పోలింగ్ అధికారులకు సూచించారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**చింతపల్లి, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రశాంతంగా జరిగింది. మండలంలో 87 ఉపాధ్యాయ ఓటర్లకు గాను 46 మంది ఉపాధ్యాయులు, 40 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 98.85 నమోదైనట్లు తాసిల్దార్ రమాకాంత్ శర్మ తెలిపారు పోలింగ్ ప్రాంతాన్ని ఆర్డిఓ రమణారెడ్డి పరిశీలించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన




**వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 27,నినాదం న్యూస్ :** వాజేడు, వెంకటాపురం లో ఉన్న పోలింగ్ కేంద్రాలను టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం నాడు ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందిని పోలింగ్ సరళిని అడిగితెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపట్ల స్థానిక పోలీస్ లకి దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో అయన వెంట సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక

- **మండలంలో 92.63 శాతం పోలింగ్**



**మంగపేట, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం మంగపేట మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మంగపేట జడ్పీ స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 95 మంది టీచర్స్ ఓటర్లు ఉండగా అందులో 88 మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 95 మంది ఓటర్లుగాను 57 మంది పురుష ఓటర్లు, 31 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు, మంగపేట మండలంలో 92.63 శాతం పోలింగ్ అయినట్లు ఎలక్షన్ ఆఫీసర్లు తెలిపారు. మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికను ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు తదితరులు పర్యవేక్షించారు. మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో మంగపేట సివిల్, సీఆర్పీయఫ్ పోలీస్ సిబ్బంది ఎలక్షన్ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు నిర్వహించారు.

## చట్టాల గురించి అవగాహన

- **చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేందర్**




**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకో వాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మల్లంపల్లి గ్రామంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ కాలేజ్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం, విద్యాహక్కు చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టాలు, బాలకర్మికుల చట్టాలు, ఆస్థిహక్కు చట్టం, పోక్సో చట్టం గురించి తెలుసు కోవాలని అన్నారు. చట్టాలపై అవగాహన ఉంటే భవిష్యత్‌లో అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. అనంతరం ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ప్రధానోపాధ్యాయులు జి. అంకయ్య, జె. రమేష్, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం




**చింతపల్లి, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** మండలంలోని నెల్వల్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మండపాన్ని రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో, ముత్యాల పందిరి వేసి అత్యంత సుందరంగా అలంకరించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి గ్రామ సమీపంలోని వివిధ గ్రామాల భక్తులు విచ్చేశారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు గొట్టుముక్కల నరసింహ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ గుండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవికుమార్, ఆలయ పూజారి నర్రావుల పెద్ద జంగయ్య, గొడ్డేటి వెంకటయ్య, గొడ్డేటి రాంబాబు , గొడ్డేటి మల్లయ్య, కడారి మల్లయ్య, సరాబు వెంకటయ్య, బూరుగు శ్రీనివాస్, బూరుగు రాజ మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అధాలత్‌ను

## సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లాలో విరివిగా న్యాయ అవగాహన కార్యక్రమాలు**
- **భూపాలపల్లి అంగడిలో విస్తృత ప్రచారం**




**భూపాలపల్లి ఫిబ్రవరి27 (నినాదం న్యూస్):** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 08న నిర్వహించే జాతీయ లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలంటూ విస్తృత ప్రచారం చేపట్టారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంగడిలో మొబైల్ వ్యాన్‌తో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాజీ మార్గమే రాజ మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలనే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విరివిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మార్చి 08న నిర్వహించే జాతీయ లోక్ అధాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి డబ్బు కోల్పోవాల్సి వస్తుందని ప్రజలకు వివరించారు. పేదరికరంతో ఉన్నవారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. మొబైల్ వ్యాన్లో అంగడికి చేరుకున్న న్యాయసేవాధికార సంస్థ బృందం మైక్ ద్వారా న్యాయ అవగాహన కల్పించారు. సంస్థ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

• జిన్నారం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన నీలం మధు



**జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం పుట్టబద్దులు ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జిన్నారం జిల్లా పరిషత్ హై స్కూల్ ల ప్రశాంతంగా కొనసాగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిన్నారంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోలింగ్ కేంద్రాన్ని నీలం మధు పరిశీలించారు. పోలింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బొల్లారం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, నాయకులు రాజు గౌడ్, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, వీర్నల సత్యనారాయణ, శ్రీశైలం,వెంకటేశ్, అశోక్, నారాయణ రెడ్డి, వెంకటేశ్, పంబాల గణేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలో కాటా దంపతులు



**జిన్నారం/ పటాన్చెరు ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... మహాశివరాత్రి నిబద్ధత, అచంచల విశ్వాసం, త్యాగానికి ప్రతీకగా భక్తులందరూ ఉపవాస దీక్షలు, జాగారాలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో శివార్చన చేయడం గొప్ప ఆనందదాయకమని పేర్కొన్నారు. సృష్టి లయకారునిగా భవభయహరుడైన పరమశివుడు తెలంగాణ ప్రజలకు, పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలను, సుఖసంతోషాలను కలిగించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కౌన్సిలర్ శశిధర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా..

## శివపార్వతుల కళ్యాణం

• ప్రత్యేకపూజలు నిర్వహించిన తుమ్మల పాండురంగారెడ్డి కుటుంబసభ్యులు



**జిన్నారం/పటాన్‌చెరు, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్ పూర్ గ్రామం పెద్ద చెరువు దగ్గర అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాత సహిత శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో రెండో రోజున శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగింది. వేలాది మంది భక్తుల మధ్య కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగిందని మాజీ చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ... మా తాతల కాలం నుండి నాగులమ్మ గుడి ఉండేది దాని తర్వాత గుడిని పునర్నిర్మానం చేసుకొని శ్రీ దుర్గా భవాని మాత శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో కట్టుకొని సముద్రం అయిపోయి రెండో సంవత్సరం లకు అడుగుపెట్టడం జరిగింది. ఈ ఆలయంలో మొదటిసారి శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించుకున్నాం మొదటి రోజు శివరాత్రి పురస్కరించుకొని సుమారు 800 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు రెండో రోజు స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది కళ్యాణ అనంతరం వేలాదిమంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఆ స్వామి ఆశీస్సులతో అందరు సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామ పెద్దలు సహకారాలతో అన్ని కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించుకుంటామని సందర్భంగా మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, బాసేటి కృష్ణ, బోయిని బాలరాజు, కొల్లూరి గోపాల్, సత్యనారాయణ రెడ్డి, తలారి రాములు, దాసు యాదవ్, నల మధు రెడ్డి,తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి, తుమ్మల రుశ్వంత్ రెడ్డి, కొండకల శీను, కొల్లూరు యాదగిరి,రాధాకృష్ణ,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంజెపి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన సీఐ



**కొడంగల్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)** కొడంగల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ను కొడంగల్ సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,సబ్ ఇనిస్పెక్టర్ (ఎస్సై) జివి సత్యనారాయణ తో కలిసి గురువారం రోజు తనిఖీ చేశారు. వంటగది లోకి వెళ్ళి మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ పాఠశాలలో గల మౌళిక సదుపాయాలు, విద్యాబోధన, విద్యార్థులకందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం వంటి తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందించే విద్య, భోజనం మౌళిక సదుపాయాలలో అలసత్వం చూపరాదనీ, రాజీపడరాదనీ సూచించారు. వంట సిబ్బంది తో మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా వంటపనులు చేయాలని, ఏమాత్రం ఏమారినట్లుగా వ్యవహరించరాదనీ, పోషకాహారం అందించినప్పుడే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉంటేనే శ్రద్ధతో చదువులో రాణిస్తారని గుర్తుచేశారు.

## అంగరంగ వైభవంగా మల్లన్న కళ్యాణోత్సవం



**అల్వాల్, ఫిబ్రవరి 27( నినాదం న్యూస్)** మచ్చ బొల్లారం మల్లికార్జున దేవస్థానం సర్వేశుని గుట్ట దగ్గర మల్లన్న స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పురస్కరించుకుని కళ్యాణోత్సవం ఆనవాయితీగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు వినయ్ కుమార్ నర్మద, ఎల్లేష్ సంధ్య, మహేష్ పావని కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, డోలి రమేష్, జగదీష్ గౌడ్ ,సూర్య ప్రకాష్, పవన్, శ్రీనివాస్ ,శోభన్, సతీష్, రాజు శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి కళ్యాణం

• పాల్గొన్న కాటా సుధా శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):**

అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని బీరంగూడలో మహాశివరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... శివుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు. ఆలయ చైర్మన్



సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ కి ఘనంగా సన్మానం చేసి, మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులతో



కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఏకాంబరేశ్వరాలయంలో..

## ఆరెకపూడి గాంధీ ప్రత్యేకపూజలు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కెపిహెచ్బి లోని శ్రీ కంచి కామకోటి పీఠం వారి శ్రీ శ్రీ శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో శివాలయం చైర్మన్ పివి శ్రీరమణ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినమని, శివుడికి అత్యంత ఇష్టమైన రోజు అన్నారు. ఆ పరమశివుని ఆరాధిస్తూ పరవశించే పవిత్ర రోజు మహాశివరాత్రి అని, ఉపవాసాలు జాగరణలతో ఎంతో భక్తిశ్రద్ధలతో ఆ మహా శివుని కొలిచే పర్వదినం అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. శివుడు మహా తపస్వి అని లోక క్షేమం కోసం చేసే తపస్సు ఆయనదని, ఏ మంచి పని అయినా దీక్షతో ఓ తపస్సుల చేయాలని, దేనికి చలించరాదని సూచించారు. శివుడి పేరు ఎన్నో శుభాలను సూచిస్తుందని శుభాలన్నీ గుణాలే అని అనేక గుణాలకు నిలయుడైన వాడు శివుడు అని అన్నారు. అందుకే ఆయనను



లోకమంతా ఆరాధిస్తుందని శివ నామాన్ని జపిస్తుందని ఆయన దర్శనం కోసం తపిస్తుందని తెలిపారు. మహా శివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సమస్త భక్తజనకోటికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లోతుకుంటలో చికెన్‌మేళ



• చికెన్ కోడిగుడ్లు వినియోగంపై అవగాహన

**అల్వాల్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధి లోతుకుంట వెంకటరావు విగ్రహం కూడలి, లక్ష్మీకళ మందిర్ సమీపంలో గురువారం అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్, శ్రీ వెంకటేశ్వర హైచ్చరిస్ ఆధ్వర్యంలో చికెన్, కోడిగుడ్ల మేళా నిర్వహించారు. చికెన్ కోడిగుడ్ల వినియోగంపై అవగాహనతొ కల్పించారు. 90 డిగ్రీల వేడిలో ఉడకబెట్టిన గుడ్లను చికెన్ తినడం వలన ఎలాంటి హాని ఉండదని నిపుణులు పేర్కొన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోళ్ళ ఫారాలలో బర్డ్ ఫ్లూ అని వస్తున్న వదంతుల వలన ప్రజలు చికెన్ మరియు కోడి గ్రుడ్లు తినుటకు బయపడుతున్నారని, ప్రస్తుత పరిస్థితులో కోడి మాంసం, కోడి గ్రుడ్లు బాగా ఉడికించి తినటం వలన మనుష్యుల ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని వెల్లడించారు. ప్రజలందరికి చికెన్, కోడి గుడ్లు వినియోగంచటం పై అవగాహన కల్పించేందుకు ఈ చికెన్ మేళా ఏర్పాటు చేశామని తెలిపారు. పైగా వీటివలన మంచి ప్రోటీన్ లభిస్తుందని తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వైద్య నిపుణులు శాస్త్రీయంగా తెలియచేయుచున్నారని స్పష్టం చేశారు. కావున ఇదే విషయం కరోనా టైమ్ లో కూడా నిరూపితమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కొండల్ ట్రెజరర్ కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి

• సమావేశంలో పలువురు వక్తలు సందేశం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలోని స్థానిక బ్రెయిలీ భవన్ లో ఓల్డ్ ఎన్జీవో డే ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ అధ్యక్షులు అంజయ్య నిర్వహించగా ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణాన్ని కాపాడాలి అంటూ ప్లాస్టిక్ ని నిర్మూలిస్తూ పర్యావరణాన్ని కాపాడాలి అని కోలా రవీందర్ భారత వికాస పరిషత్ నుంచి సందేశం ఇచ్చారు. విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ తాతాజీ పాల్గొని వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్ని వివరించారు. ఆర్గనైజేషన్ నుంచి జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకి చేర్చే బాధ్యతను తీసుకున్నట్లుగా సుమతి తెలియజేశారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి మీడియేటర్ గా వ్యవహరిస్తున్న ఎల్ మాణిక్య రెడ్డి పాల్గొని సందేశం ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ కి స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆయన బాధ్యతలు నిర్వహిస్తూ అలాంటి వ్యక్తులు ఎవరైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తామన్నారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గౌడ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు. స్థానికంగా ఉన్న మనం ఫౌండేషన్ నుంచి శ్యామ్ మాట్లాడుతూ ప్రజల్లో అనేక విషయాల పట్ల అవగాహన కలిగించాలని ముఖ్యంగా ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని, ఈ విషయంలో పాఠశాలలు, కళాశాలల వద్ద మనం గస్తీ నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తరపున సరిత సత్యం పాల్గొని ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ ముత్తోజు వెంకటేశ్వర్లు పాల్గొని స్ఫూర్తివంతమైన ప్రసంగాన్ని చేశారు. స్వచ్ఛంద సంస్థల వల్లనే అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయని, ప్రజలకు సహాయ సహకారాలు లభించాయి అని ఆయన పేర్కొన్నారు. సమావేశం చివరిగా ఇటీవలే పదవి విరమణ చెందిన వెంకటేశ్వర్ల కు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంస్థ తరఫున సన్మానం చేశారు. ఆ తర్వాత ప్రతి స్వచ్ఛంద సంస్థ నుంచి ఒక ప్రతినిధిని ఎంపిక చేసి వారికి సన్మానం చేసి స్వచ్ఛంద సంస్థల్లో మానవత్వాన్ని చాటుతున్న వివిధ సంస్థల ప్రతినిధులను సన్మానించారు. ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది. చివరగా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి వందన సమర్పణ చేశారు.



**నిరుపేదలకు సొంతింటి కల నిజం చేసే దిశగా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా చేసే టీజీఎండిసి సబ్ స్టాప్ యాడ్ ద్వారా జరపడానికి బౌరంపేట నందు సర్వేనెంబర్ 166లో సుమారు 13 ఎకరాల స్థలాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమిషనర్ శశాంక స్థలాన్ని గురువారం గుర్తించారు. ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డైరెక్టర్ టి జి ఎం డి సి సుశీల్ కుమార్ స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**

– మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి27(నినాదం న్యూస్):

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

## కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి వేడుకల సందర్భంగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం, శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో శివలింగానికి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వాహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరినట్లు హనుమంత రెడ్డి ప్రకటనలో వివరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి సందర్భంగా..

## శివ కళ్యాణం



**అల్వాల్, ఫిబ్రవరి 27( నినాదం న్యూస్)** అల్వాల్ లోని లోతుకుంట శ్రీ విజయ గణపతి దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా లారీ అసోసియేషన్ వారిచే శివపార్వతుల కళ్యాణం ఘనంగా కన్నుల పండుగగా జరిపించారు. అసోసియేషన్ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల బలవంత రెడ్డి, కన్నా, శేఖర్, నరహరి ,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ



**అల్వాల్, ఫిబ్రవరి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)** మహాశివరాత్రి జాగరణ చేసిన శివభక్తులకు అన్న ప్రసాదన వితరణ గావించిన సురేష్ ఎలక్ట్రికల్ అండ్ సౌండ్ సిస్టం నిర్వాహకులు సురేష్ అండ్ రవి కుటుంబ సభ్యులు ఎన్నో సంవత్సరాలుగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. శివ భక్తులకు అన్న ప్రసాదన్న వితరణ చేయుటవలన ఎంతో సంతోషంగా ఉందని దేవుని ఆశీస్సులతో భక్తుల సహకారం తో నిర్విఘ్నంగా కొనసాగుతున్నదని అన్నారు. కార్యక్రమంలో రమాదేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ సేవలు అభినందనీయం

• ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి27(నినాదం న్యూస్):** ఇనాయ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మౌలాలి లోని కలర్ ఫంక్షన్ హాల్ లో పేద ముస్లిం వికలాంగులకు వితంతులకు రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్ ,సయ్యద్ అభిబ్, సయ్యద్ అఫ్సర్, మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణంలో మాణిక్‌యాదవ్





**జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ శివాలయాల్లో ఈ శివకల్యాణం ఎంతో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తుల విశ్వాసానికి, భగవంతుడి కృపకు ప్రతీకగా శివపార్వతుల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించారన్నారు. ఈ శివ పార్వతుల కల్యాణం సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణలతో అగ్నిహోత్రాలు, అభిషేకాలు, పుష్పార్చనలు జరిగాయన్నారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అందరినీ భక్తిశ్రద్ధల్లో ముంచెత్తింది, భక్తులకు అన్నదానం, ప్రసాద విభజన వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు, భజన మండళ్ల గానం, నృత్య ప్రదర్శనలు భక్తుల హృదయాలను దోచుకున్నన్నారు. ఈ మహోత్సవం ఘనంగా జరిగేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా ఈ కార్యక్రమంలోని పాలుపంచుకున్న మాణిక్ యాదవ్‌కి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తపల్లి అభివృద్ధికి సహకరించండి

- జమ్మికుంట రైల్వే ఫుట్ బోర్డు నిర్మాణానికి నిధులు ఇప్పించండి
- ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన జమ్మికుంట కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామస్తులకు సమస్యగా మారిన రైల్వే స్టేషన్ ఫుడ్ బోర్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించాలని హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందించిన జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న. గురువారం హైదరాబాదు లోని ఈటెల నివాసంలో కలిసిన కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీ తంగా ఈటెల రాజేందర్ ను కలవడం జరిగిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామం నుండి జమ్మికుంట రైల్వే స్టేషన్ బయటకు వెళ్ళేటానికి ఫుట్ బోర్డు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. సత్వరమె సమస్యా పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని దానికి ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందిం చారని వారు వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి కొత్తపల్లి గ్రామం,దర్మారం, రామన్న పల్లే, ఇతర గ్రామాలకు రైల్వే స్టేషన్ నుండి రైల్వే ట్రాక్ దాటి నడుచుకుంటూ వెళ్ళే వారని కానీ ఇప్పుడు రైల్వే ట్రాక్ లైన్లు పెంచడం కొత్తపల్లి గ్రామ శివారులో గల రైల్వే కాంపౌండ్ వాల్ కు ఉన్న చిన్న చిన్న దారులను కూడా మూసి వేస్తున్నారని దానితో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. రైల్వే గోడకు ఆనుకుని 9 ఫీట్ల డ్రైనేజీ నిర్మాణం కూడా చేస్తున్నారు. ఇందువలన కొత్తపల్లి ఇతర గ్రామాల నుండి నడక దారిన రైల్వే స్టేషన్ నుండి జమ్మికుంట పట్టణానికి పొయే వారు విద్యార్థులు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు, దినసరి కూలీలు, గుమాస్తాలు, పేషెంట్లు, దివ్యాంగులు చాలా ఇబ్బంది పడుతు న్నారని తెలిపారు. సుమారుగా 20 వేల జనాభా కలిగిన కొత్తపల్లి గ్రామం నిత్యం ప్రతి దినము అన్నీ అవసరా లకు, జీవనోపాధికి జమ్మికుంట మీదనే ఆధారపడి ఉన్నారు. ఈ యొక్క జమ్మికుంట రైల్వే ట్రాక్ దాటడం వలన చాలా మంది రైలు ఢీకొని మరణించారు. మరి కొంత మంది దివ్యాంగులుగా మారినారు. గత 10 రోజుల క్రితం ఒక ముస్లిం అమ్మాయి రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవ శాత్తు రైలు ఢీకొని మరణించినది. ఇది ఇలా ఉండగా ప్రతి రోజు నిత్యం ఇతర గ్రామాల ప్రజలు కొత్తపల్లి గ్రామం నుండి జమ్మికుంట రైల్వే స్టేషన్ కు వేలాది మంది రైలు మార్గం ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లే టానికి ప్రయాణికులు వస్తుంటారు. పై విషయమై శ్రీ ఈటెల రాజేందర్ గారికి పూర్తిగా వివరించి ఫుట్ బోర్డు వంతెన నిర్మాణానికి కృషి చేయాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈటెల రాజేందర్ ఈవిషయమై సానుకూ లంగా స్పందించి తప్పకుండా ఫుట్ బోర్డు వంతెన నిర్మాణానికి కృషి చేస్తా నని ప్రజల సమస్యల్ని తీర్చుతానని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం శ్రీ ఈటెల రాజేందర్ గారికి అందచేసిన వారిలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు. సలీం పాషా ఉన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన సిరిసేడు

- ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్
- స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేత



**జమ్మికుంట, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని గల శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివ పార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఆలయఅర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,రాబోయే రోజుల్లో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండ విజయ్,డైరెక్టర్లు,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## కరీంనగర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

- పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- అధికారుల సమన్వయంతో పోలింగ్ ప్రక్రియ విజయవంతం



**కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలో మెదక్ ,నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ముగిసింది. 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 18 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఎమ్మెల్సీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అటు అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళికను చెప్పారు . కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచనున్నారు. ఈ మేరకు వాటిని స్వీకరించినందుకు అధికారులు రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ లను ఎక్కడికి అక్కడ అధికారులు స్వీకరించి భద్రపరచనున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాటు చేశారు. అంబేద్కర్ స్టేడియంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల 24 గంటల పాటు నిఘా నీడన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం అర్ధరాత్రి వరకు అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరుకొనున్నాయి. 15 జిల్లాల పోలింగ్ స్టేషన్లో నుంచి ఎన్నికల విధులను నిర్వహించిన అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సామాగ్రిని కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి తీసుకురానున్నారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్ల లో ఎన్నికలు జరిగాయి. కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ల లో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. . జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వర్తించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరిగింది. ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ కరీంనగర్ లోని ముక్రంపురలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యూ లైన్ లో వెళ్లి గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇదే పోలింగ్ కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో కలెక్టర్ అధికారులకు, ఎన్నికల సిబ్బంది కి అభినందనలు తెలిపారు.

## పాఠశాల మరమ్మతు పనుల పరిశీలన



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు మండలం జగ్గన్నపేటలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారుల బృందం సందర్శించి పాఠశాలకు అవసరమైన మరమ్మత్తుపనులను పరిశీలించారు. ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బృందం పాఠశాలలోని కిచెన్, డైనింగ్ ఏరియాను పరిశీలించి రెండు ప్రాంతాలలో ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఆవరణను శుభ్రంగా ఉంచాలని, ప్రతిసారీ విద్యార్థులకు వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని హెడ్ మాస్టర్ వార్డెన్‌లను ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులను పరిశీలించి, పని నాణ్యత, పెయింటింగ్‌తో అదనపు టాయిలెట్ బ్లాకల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. అలాగే డార్మిటరీ భవనాన్ని పరిశీలించి, కిటికీలకు మెష్‌ను అమర్చాలని, తలుపులు,కిటికీలు, ఫ్లోరింగ్‌ల మరమ్మత్తులు,పెయింటింగ్‌లో ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించాలని ఇంజనీర్లను ఆదేశించారు. జీసీసీ ఆహార పదార్థాల సరఫరా, ఆహార పదార్థాల సరైన నిల్వ, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, అనుసరించిన రోజువారీ మెనూ మొదలైన వాటిపై హెడ్ మాస్టర్ వార్డెన్‌తో విచారించారు. ఈ తనిఖీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ డి.వీరభద్రం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్ సంబంధిత హెడ్ మాస్టర్, వార్డెన్, సిబ్బంది ఉన్నారు.

## పట్టభద్రుల చూపు ఆల్ఫోర్స్ వైపే

- హుజురాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రణవ్



**జమ్మికుంట, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం లోని పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేసి భారీ మెజార్టీ అందించ నున్నారని నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్న ప్రణవ్ నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ స్టేషనులను సందర్శించి ఓటింగ్ సరళని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు పట్టం కట్టనున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వంపై విశ్వాసం నిరుద్యోగ యువతకు భద్రత అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పట్టభద్రులు విశ్వసించి తమ అమూల్యమైన ఓటును నరేందర్ రెడ్డి కి వేశారని ఆయన తెలిపారు. మార్చి మూడున వెలుపడే తీర్పుతో ఇతర పార్టీల నాయకుల్లో చెమటలు పుడతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడ్డ హుజరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది అందరి సమిష్టి కృషితోనే సాధ్యమని ఇదే స్పిరిట్ తో భవిష్యత్తులో ముందుకు కొనసాగాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



**వెల్గటూర్, ఫిబ్రవరి27(నినాదం న్యూస్) :** కాంగ్రెస్ నాయకులు, ఎండపల్లి ప్యాక్స్ మాజీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మద్దుల గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ పొనుగోటి రామ్మోహన్ రావు, ఏ ఎం సి వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులతో బీజేపీ నాయకుల వాగ్వాదం



**జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం సమీపంలో పోలీసులకు బిజెపి నాయకులకు మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతున్న స్థలంలో పోలీసులు 144 సెక్షన్ అమల్లోకి తెచ్చినప్పటికీ బిజెపి శ్రేణులు భారీ మొత్తంలో చేరుకొని విస్తృత ప్రచారం నిర్వహించడంతో వచ్చే ఓటర్లకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారిని అక్కడి నుండి వెళ్లిపోవాలని పోలీసులు వారిని కోరారు. దీంతో అక్కడే ఉన్న బిజెపి నాయకులు పోలీసులతో వాగ్వివాదం జరిగింది. పోలింగ్ కేంద్రానికి దూరంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని పోలీసులు వారికి తెలియజేశారు. బిజెపి నాయకులు పోలింగ్ చిట్టిలను పంచుతుండడంతో నాయకుల మధ్య పోలీసులతో వాగ్వివాదం జరిగింది. చివరకు జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ పట్టణ సిఐ వర గంటి రవి వారికి సర్ది చెప్పి అక్కడి నుండి పంపించేశారు.

## పట్టభద్రుల చూపు ప్రసన్న హరికృష్ణ వైపే

- బీఎస్పీ అభ్యర్థి హరికృష్ణ
- బీఎస్పీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్



**జమ్మికుంట, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్) :** ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రజలు బి ఎస్ పి బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు కట్టనున్నారని బహుజన సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ ఆశ భావం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల సరళిని పరిశీలించిన బిక్షపతి గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, పట్టభద్రులు విద్యావేత్తలు తమ నిర్ణయాన్ని ఓటు అనే ఆయుధంతో సరైన తీర్పును ఇవ్వనున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ నాయకులకు కామన్ మ్యాన్ కు జరిగిన ఈ పోటీలో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు భారీ మద్దతు తెలుపుతూ పట్టబదులు తమ ఓటు హక్కు ద్వారా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడానికి సిద్ధమయ్యారని ఆయన పేర్కొన్నారు. ఓటు వేసిన ప్రతి ఒకరు కూడా తమ ఓటును ప్రసన్న హరికృష్ణ అని బహిరంగంగా చెప్పడమే ఎందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ గెలిస్తే తమ జీవితాలు బాగుపడతాయని పట్టభద్రులు నమ్మి ఆయనకు ఓటు వేయడం సంతోషంగా ఉందని ఆయన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి బహుజన సమాజ్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నారని ఆయన తెలిపారు. మార్చి 3 న పట్టభద్రులు ఇచ్చే తీర్పుతో కొంతమందికి చెమటలు పుడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్ చిట్యాల మండల అధ్యక్షులు బొమ్మ సురేందర్ గౌడ్, మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బొచ్చు తిరుపతి భూపాలపల్లి జిల్లా కమిటీ పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో ఓటేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులు



**కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్) :** మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం మానకొండూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో సతీసమేతంగా ఓటు వేశారు. ఓటు వేసేందుకు ఉదయమే డాక్టర్ కవ్వంపల్లి తన సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. పట్టభద్రులైన ఓటర్లతో కలిసి క్యూ లైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పోలింగ్ సరళిని పరిశీలించారు. వివరాలను ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ ఆవరణ బయట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ తీరుపై చర్చించారు. పట్టబద్రులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని పార్టీశ్రేణులకు సూచించారు. మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, రామిడి శ్రీనివాస్, మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేశ్, సహదేవ్, మహేందర్, ఓదెలు, తిరుపతిరెడ్డి అజహర్, మహమూద్,. రామిడి తిరుపతి, దేవయ్య, బాపురావు, శ్రీనివాస్ గౌడ్, తోట శ్రీనివాస్, మాడిశెట్టి రాజయ్య, బుర్ర శ్రీనాథ్, బుర్ర శ్రీధర్, సుభాష్, ఎడ్ల శ్రీధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అండగా నిలిచిన గ్రాడ్యుయేట్లు

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఖాయం
- ముక్రంపుర పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న వెలిచాల
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులు అండగా నుంచి మద్దతు తెలిపారని పేర్కొన్నారు.

గురువారం తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డీ కాలనీలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ వద్ద ఓటింగ్ సరళిని రాజేందర్ రావ్ పరిశీలించారు. కాంగ్రెస్ నేతలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్ లోని కోతిరాంపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మంకమ్మ తోట, సైన్స్ వింగ్ కాలేజ్, ఆదర్శనగర్ లో గ్రాడ్యుయేట్స్ ఎన్నికల పోలింగ్ బూత్ ల వద్ద రాజేందర్ రావు ఓటింగ్ సరళిని పరిశీలించారు. స్థానిక నేతలతోనూ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముక్రంపుర లోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వెలిచాల రాజేందర్ రావు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పడుతున్న కష్టానికి నిరుద్యోగులు గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రాజేందర్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఆకుల నరసన్న, టేల భూమయ్య, కోడూరి రవీందర్ గౌడ్, కుంట రాజేందర్‌రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, ఎండి సమద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన జిల్లా ప్రముఖులు







**కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ టౌన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వేరు,వేరు క్యూలైన్ల లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు,కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ ఓటు వేసినారు. కరీంనగర్ మంకమ్మ తోట ధన్ ఘర్ వాడి గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తమ ఓటు క్యూ లైన్ లో నిలబడి వినియోగించు కున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోంచుకున్న బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఇతరులను ఓటు వేయాలని సూచించారు.

# అతుకుల బతుకులు

- పనిలేక చిలుమెక్కిన మేరోళ్ల కత్తెర
- అరకొర సంపాదనతో ఆగమాగం
- కళ తప్పిన టైలర్ దుకాణాలు
- బతుకుదెరువు లేక వలసబాట
- నేడు వరల్డ్ టైలర్స్ డే

**పాశ్చాత్య నాగరికత కులవృత్తులను కనుమరుగు చేస్తున్నది.. మన సంస్కృతి కట్టుబాట్లను మరిచిపోయి పాశ్చాత్య నాగరికతకు అలవాటుపడిన క్రమంలో సమాజంలోని అనేక కులవృత్తులు కూలిపోయాయి. పేదలకు కూడు పెట్టని సాంకేతికత విస్తృతిలో పల్లెరూపు రేఖలు మారిపోయాయి. పల్లెలు, పట్టణాల్లో మేరోళ్ల కుల వృత్తికి ఎదురీత తప్పడం లేదు. రెడీమేడ్ బట్టలతో దర్జీల కత్తెర మూలన పడింది. ఒకప్పుడు దర్జాగా బతికిన దర్జీ ఇప్పుడు ప్రత్యామ్నాయ దారిలో బతుకు పోరు సాగిస్తున్నారు. సాధారణ వ్యక్తి దుస్తులను సైతం అందంగా కుట్టి మేరు నగధీరుడిగా ముస్తాబు చేసిన టైలర్ దుకాణాలు నేడు కళ తప్పి వెలవెలబోతున్నాయి.**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** పాశ్చాత్య పోకడల కోసం పాకులాడుతున్న ప్రజలు రెడీమేడ్ దుస్తులకు ప్రాధాన్యం ఇస్తుండడంతో టైలర్ దుకాణాలు కనుమరుగవుతు న్నాయి. గతంలో పండుగలు. పెళ్లిళ్లు, శుభకార్యాలతో క్షణం తీరిక లేకుండా బిజీ బిజీగా దుస్తులు కుట్టిన దర్జీలు ప్రస్తుతం గిరాకీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెడీమేడ్ కంపెనీ దుస్తుల వినియోగం పెరగడంతో సొంత గ్రామాల్లో పని లేక చాలామంది టైలర్లు సూరత్, ముంబై, భీవండి లాంటి పట్టణాలకు బతుకు దెరువు కోసం వలసబాట పడుతున్నారు. పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న బహుళ జాతి కంపెనీలు తమ వ్యాపారాలను పెంచుకునేందుకు నాసిరకం అల్లికలు చేస్తూ మోసానికి పాల్పడుతున్న వాటిపై ప్రజలు అవగాహన పొందలేకపోతున్నారని టైలర్లు చెబుతున్నారు.



**టైలర్స్ డే నేపథ్యం..**

క్రీస్తు పూర్వం విలీస్?జీన్స్ అనే శాస్త్రవేత్త సూదిని కనిపెట్టారు. దీనిని కుట్టుమిషన్?కు ఉపయోగించవచ్చని టైలర్లకు వెలుగుబాట చూపిన మహనీయుడు విలియమ్స్?హౌ. క్రీస్తుశకం 5వ శతాబ్దంలో ఈయన కొయ్యతో కుట్టు మిషన్ తయారు చేశాడు. సూది, కుట్టుమిషన్? కనిపెట్టిన మహోన్నత వ్యక్తులు విలియమ్స్ హౌ, విలీస్?జీన్స్ లను స్మరించుకుంటూ టైలర్లు ప్రతి ఏటా ఫిబ్రవరి '28న టైలర్స్ డే' ను ఘనంగా జరుపుకుంటున్నారు.

**అతుకుల బతుకులు ఆగం..**

వన జీవనం నుంచి జనజీవనం వైపు మనిషిని నడిపించి, పరుగు తీయించిన ప్రస్థానంలో దర్జీల పాత్ర విశేషమైనది. ప్రస్థుతం దర్జీలవి అతుకుల బతుకులయ్యాయి. కొన్నేళ్ల క్రితం వరకూ ప్రతి ఊరిలో ప్రత్యేక వీధిలో కుట్టుమిషన్ల చప్పుడు వినిపించేది. ప్రస్తుతం ఆ చప్పుడు లేదు. నాగరిక సమాజం వైపు ప్రపంచీకరణలో భాగంగా మానవ జీవితంలోకి దూసుకువచ్చిన యాంత్రిక పరికరాలు మేర కులస్తుల ఉపాధిని కూల్చాయి. మల్టీ నేషనల్ కంపెనీలు రెడీమేడ్ దుస్తుల వ్యాపారంలోకి ప్రవేశించి మార్కెట్లను ఆక్రమించడంతో సామాన్యులు కూడా ఆ బట్టలు కొనుగోలు చేస్తుండడంతో మేరోళ్ల బతుకులు ఆగమవుతున్నాయి. వృత్తిపరమైన నవ్యత, ఆధునిక యంత్రాలను సద్వినియోగం చేసుకోలేని చాలా మంది వెనుకబడి పోయారు. కొంత మంది ఈ పరిజ్ఞానాన్ని అందుకో గలిగినా తగినంత పెట్టుబడి లేక చితికిపోయారు. ప్రత్యామ్నాయ కులవృత్తులపై సహజమైన వాత్సల్యం వీడని మేర కులస్తులు రోడ్డు పక్కన పాతబట్టలు కుట్టుకుంటూ బతుకు బండిని భారంగా లాగిస్తున్నారు.

## పరదాలు కుట్టుకుంటున్న



**- బుర్ర రాఘవులు టైలర్, మహాముత్తారం**

45 ఏళ్లుగా మేర వృత్తిలో ఉన్నా. పేర్వాణీ, లాల్చీ , పైజామాలు కుట్టిన. ఇప్పుడు పాత రోజులు పోయినయ్. బట్టలు మిషన్ల కాడికి వస్తలేవ్. అప్పటికీ ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చింది. వడ్లపై కప్పుకునే పరదాలు కుట్టుకుంటున్న. రోజూ రూ.50 నుంచి రూ.100 దొరకడం కూడా కష్టమైతాంది.

## చేతి పనికి కూడు లేకుండా పోయింది



**- బుర్ర రాజు**

చేతి పనికి ఉనికి లేకుండా పోయింది. ఏళ్ల కొద్దీ వృత్తి పని చేసినా లాభం లేకుండా అయింది. కూడు పెట్టిన కులవృత్తి ఎందుకూ కొర గాకుండా పోతోంది. తయారై ఉన్న బట్టలను అందరూ కొనుగోలు చేస్తుండడంతో చేతి పని లేకుండా పోతోంది. భార్య భర్తలు ఇద్దరం కలిసి హైదరాబాదులోని ఓ ప్రైవేటు షాప్ లో పని చేసుకుని బతుకుతున్నాం.

## హైదరాబాద్‌కు వెళ్లినా.. షాపు నడవడం లేదు


**- బుర్ర కోదండపాణి**



మహాముత్తారం మండలంలో టైలరింగ్ షాపు నడవక హైదరాబా ద్‌కు వెళ్లిన. అక్కడ అంబర్‌పే టలో చిన్నగా టైలరింగ్ షాపు పెట్టుకుంటే స్కూల్ యూనిఫాంలు వస్తున్నాయి. అవి కూడా స్కూల్ ఓపెనింగ్ టైంలోమాత్రమే వస్తానయ్. ఇంటి కిరాయికి సరిపడా కూడా రావడం లేదు. వేరే ఉపాధి అవకాశాల కోసం చూస్తున్న. ఇక ఈ కాలంలో టైలర్‌ల మనుగడ కష్టమే.




NINADAM
MARKET



## బంగారంపై పెట్టుబడి మంచిదేనా.. మార్కెట్లో ఉన్న బెస్ట్ ఆప్షన్స్ ఇవే

చూస్తుండగానే బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రేపో మాపో గోల్డ్ రేట్లు రూ. లక్ష దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీంతో బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఒకప్పటిలాగా కాకుండా బంగారంలోనూ డిజిటల్ గోల్డ్, బాండ్స్ ఇలా రకరకాల పెట్టుబడి మార్గాలు పుట్టుకొచ్చాయి. మరి బంగారంపై పెట్టుబడి పెట్టొచ్చా అందులో ఉన్న రిస్క్ ఏంటి అనే విషయాలు తెలుసుకోండి. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో బంగారాన్ని విలువైన ఆస్తిగా భావిస్తుంటారు. కేంద్ర బ్యాంకులు, సంస్థాగత పెట్టుబడిదారుల దగ్గరి నుంచి సాధారణ వ్యక్తులు కూడా బంగారాన్ని కోరుకుంటారు. దశాబ్దాలుగా భారతదేశం అతిపెద్ద వినియోగదారులలో ఒకటిగా బంగారమే ఉంది. ఈ పసుపు లోహం దేశ సంస్కృతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పండుగలు, శుభ సందర్భాలలోనే కాదు పెట్టుబడుల పరంగానూ బంగారమే మొదటి ఆప్షన్ గా ఎంచుకుంటారు. రానున్నది పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో గోల్డ్ అమ్మకాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ. 80,000 కి చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆప్షన్లు ఇవే.

**సావరిన్ గోల్డ్ బాండ్**

భారత ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జారీ చేసిన ప్రభుత్వ భద్రత. ఇది గ్రాముల బంగారంలో సూచించబడుతుంది మరియు భారతదేశంలోని బంగారం ధరతో ముడిపడి ఉంటుంది. ఇది వడ్డీ-బేరింగ్ బాండ్‌లు, సంవత్సరంలో రెండు వాయిదాలలో చెల్లించే 2.5% పీఏ వడ్డీని కలిగి ఉంటుంది. అయితే, అవి స్థిర పరిపక్వత కాలంతో వస్తాయి. ఈ సమయంలో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి.

**గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)**

బంగారంలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన ఫండ్. ఈ నిధులు సాధారణ స్టాక్‌ల లాగానే పని చేస్తాయి. స్టాక్ మార్కెట్‌లో వీటి ద్వారా ట్రేడింగ్ జరుగుతుంది. బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా, మీరు బంగారాన్ని ఇంటర్నల్ గా పెట్టుబడి పెట్టాలనుకుంటే ఇవి ఎంచుకోవచ్చు. ఇవి కూడా మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయి.



**గోల్డ్ సేవింగ్స్ ఫండ్స్**

బంగారంలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ఇవి. ఇవి గోల్డ్ ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్‌లు) లేదా గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (గోల్డ్ ఎఫ్ఓఎఫ్‌లు) రూపంలో ఉంటాయి. భౌతిక బంగారాన్ని నిల్వ చేయడంలో ఇబ్బంది లేకుండా, ఎలక్ట్రానిక్‌గా పెట్టుబడి పెట్టవచ్చు. బంగారం ధరలపై ఇవి ఆధారపడి ఉంటాయి. ప్రత్యక్ష బంగారం ధర కారణంగా, గోల్డ్ ఈటిఎఫ్ హోల్డింగ్‌లపై పూర్తి పారదర్శకత ఉంటుంది. భౌతిక బంగారాన్ని కలిగి ఉండటం కంటే సురక్షితమైనది.

బంగారం పొదుపు పథకాలు..

ఆభరణాల వ్యాపారులు అందించే బంగారు పొదుపు పథకాలు తరచుగా సులభంగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంటాయి. ఆభరణాల కొనుగోళ్లపై ఆకర్షణీయమైన తగ్గింపులు పొందొచ్చు. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా మీరు కొన్న సమయంలో ఉన్న ధరకే బంగారాన్ని పొందొచ్చు. (ఉదాహరణకు, తగ్గిన తయారీ ఛార్జీల ద్వారా). అయితే, అవి ఇతర ఎంపికలతో పోలిస్తే అధిక ఛార్జీలతో వస్తాయి మరియు తక్కువ సౌలభ్యాన్ని అందిస్తాయి.

## సంపద పోగుచేయాలంటే వీటిలో ఇన్వెస్ట్ చేయాల్సిందే..


**- ఏ రంగం ది బెస్ట్ అంటే..**



విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపటానికి, భవిష్యత్తు అవసరాలకు ప్రతి ఒక్కరికీ డబ్బు చాలా అవసరం. అప్పుడే ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవితం సాఫీగా సాగుతుంది. దాని కోసం ఉద్యోగంలో ఉండగానే వివిధ మార్గాల్లో పెట్టుబడి పెట్టడం ఛ్చాలా అవసరం. దేశంలో చాలామంది బ్యాంకుల్లోని వివిధ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. అయితే వాటి నుంచి వచ్చే ఆదాయం భవిష్యత్తు అవసరాలకు సరిపోకపోవచ్చు. దీంతో సంపదను పెంచుకునేందుకు ప్రస్తుతం స్టాక్స్, బంగారం, రియల్ ఎస్టేట్ లో ఇన్వెస్ట్ చేసేవారు ఎక్కువయ్యారు. అయితే ఈ మూడింటిలో ఏది మంచిది, దేని నుంచి ఆదాయం ఎక్కువగా వస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలో డబ్బులను ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల బడ్జెట్ లో పన్ను మినహాయింపును రూ.12 లక్షలకు పెంచడం వల్ల ఈ రంగానికి ఆదరణ లభిస్తుందని భావిస్తున్నారు. తక్కువ వడ్డీకి హౌసింగ్ రుణాలు అందుబాటులో ఉండడం మరో కలిసి వచ్చే అంశం. భూమి ధరలు ఎప్పుడు పెరుగుతూనే ఉంటాయి. అలాగే అద్దెలు కూడా ఏడాదికేడాది ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా పట్టణాల్లో జనాభా విపరీతంగా పెరుగుతుండడంతో ఇళ్లకు, స్థలాలకు డిమాండ్ ఏర్పడుతుంది. ఢిల్లీ ఎన్సీఆర్, బెంగళూరు, ముంబై నగరాలలో ఆస్తి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అయితే ఆస్తిని కొనుగోలు చేసే ముందు ఆ ప్రాంతానికి ఉండే డిమాండ్, అక్కడి వసతులు, వివిధ ప్రాంతాలతో ఉండే కనెక్టివీటిని పరిగణనలోకి తీసుకుకోవాలి. చుట్టుపక్కల గ్రామాలకు, ఏరియాలకు ప్రధాన కూడలిగా ఉంటే నిరభ్యంతరంగా కొనుగోలు చేయవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా బంగారానికి ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచంలో నెలకొన్న యుద్ధాలు, అనిశ్చిత నేపథ్యంలో అందరూ దీని కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మన దేశంలో బంగారానికి ఉన్న ప్రాధాన్యం తెలిసిందే. 2014లో రూ.28 వేలు ఉండే పది గ్రాముల బంగారం 2024 నాటికి సుమారు రూ.78 వేలకు పెరిగింది. అంటే పదేళ్లలో మూడు రెట్లు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేయడం దీనికి కారణమని చెప్పవచ్చు. ఇలా బంగారం నిల్వలలో చైనా (316 టన్నులు), టర్కీ (198 టన్నులు), భారత్ (95 టన్నులు) అగ్రగామిగా ఉన్నాయి. బంగారానికి డిమాండ్ పెరగడానికి ప్రధానం కారణం వివిధ దేశాలు భారీగా కొనుగోలు చేయడమే. అది ఇది ఎప్పుడూ కొనసాగదు. బంగారంపై దీర్ఘకాలిక రాబడి నిరాడంబరంగా ఉంటుంది. అటువంటిది ఇప్పుడు ఏడాదికి 5 నుంచి 6 శాతానికి మించిపోయింది.

## వాయిస్ మేసేజ్‌లను చదివేద్దామా..

**- వాట్సాప్‌లో అదిరిపోయే ఫీచర్**



ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు వినియోగించే మెసేజింగ్ యాప్ లలో వాట్సాప్ ముందు స్థానంలో ఉంటుంది. ఈ యాప్ లేని స్మార్ట్ ఫోన్ ఉందంటే నమ్మడం కష్టమే. అంతలా ప్రజలకు చేరువైందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాట్సాప్ లో నిరంతరం అప్ డేట్లు చేస్తున్నారు. తద్వారా యూజర్లకు మెరుగైన సేవలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా వాయిస్ మెసేజ్ టాన్స్క్రిప్ట్ ఫీచర్ ను ప్రారంభించారు. దాని వల్ల కలిగే ఉపయోగాలను తెలుసుకుందాం. వాట్సాప్ ను యూజర్లు అనేక రకాలుగా ఉపయోగించుకోవచ్చు. ఫొటోలు, వీడియోలు, మెసేజ్ లతో పాటు వాయిస్ మెసేజ్ లను కూడా పంపించుకోవచ్చు. ఏదైనా విషయాన్ని టైప్ చేయడం కన్నా వాయిస్ రూపంలో పంపించడం చాలా సులువుగా ఉంటుంది. కానీ వాయిస్ బయటకు వినిపిస్తుంది కాబట్టి అది వినేవారు మాత్రం కొంచెం ఇబ్బంది పడతారు. ఇంట్లో ఉన్నప్పుడు పర్వాలేదు. కానీ సినిమా థియేటర్ లోనో, స్నేహితులతో ఉన్నప్పుడో, కార్యాలయంలో విధులు నిర్వర్తించే సమయంలోనూ, ట్రాఫిక్ లోనూ ఉంటే ఇబ్బందులు తప్పవు. ఈ సమస్యకు వాయిస్ మెసేజ్ టాన్స్క్రిప్ట్ ఫీచర్ పరిష్కారం చూపుతుంది. వాయిస్ ను టెక్ట్స్ రూపంలో మనకు కనిపించేలా చేస్తుంది. 2024 నవంబర్ లో ఈ ఫీచర్ ను వాట్సాప్ యాజమాన్యం ప్రకటించింది. ఇప్పుడు ఆండ్రాయిడ్ వినియోదారులందరికీ అందుబాటులోకి వచ్చింది. త్వరలో ఐఓఎస్ వినియోగదారులూ వాడుకునే అవకాశం ఉంది. వాయిస్ మెసేజ్, దాని టెక్ట్స్ ట్రాన్స్క్రిప్ట్ రెండూ వాట్సాప్ నుంచి చాలా సురక్షితంగా నిర్వహించుకోవచ్చు. దీని ద్వారా ఇంగ్లిష్, స్పానిష్, పోర్చుగల్, రష్యన్ తో పాటు పలు భాషల్లో వాయిస్ సందేశాలను చదవటానికి అవకాశం ఉంది. అయితే హిందీకి అధికారిక మద్దతు లేదు. వాట్సాప్ ఫీచర్ ను మెరుగుపర్చడం, పెద్ద యూజర్ బేస్ ను తీర్చిదిద్దే ప్రయత్నంలో అనేక భాషలకు దీన్ని విస్తరించే అవకాశం ఉంది. కాబట్టి భవిష్యత్తులో హిందీలో కూడా అందుబాటులోకి వస్తుంది. టాన్స్క్రిప్షన్ ఫీచర్ ను యాక్టివేట్ చేసుకునేందుకు వినియోగదారులు వాట్సాప్ సెట్టింగ్ ల మెనూ నావిగేట్ చేయాలి. చాట్స్ అనే దాన్ని ఎంపిక చేసుకుని. దానిలో వాయిస్ మెసేజ్ టాన్స్క్రిప్ట్ విభాగానికి వెళ్లాలి. దీంతో వారికి కొత్త ఫీచర్ అందుబాటులోకి వస్తుంది. అనంతరం అక్కడ చూపిన వాటిలో నచ్చిన భాషను ఎంపిక చేసుకోవాలి. అనంతరం యూజర్ తనకు వచ్చిన మెసేజ్ ను నొక్కి పట్టుకుని, మరిన్ని ఎంపికలను ఎంచుకుని, ఆపై ట్రాన్స్ క్రైబ్ ఎంపిక చేసుకోవడం ద్వారా వాయిస్ మెసేజ్ లను నచ్చిన భాషలో చదువుకోవచ్చు.

## విద్యార్థులకూ ప్రత్యేక ఐడీ నెంబర్

**- ఆధార్‌తో పొందడం చాలా సులువు**




ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ప్రతి రంగంలో కొత్త సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా డిజిటల్ ఇండియాలో భాగంగా జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 కింద విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం అపార్ ఐడీ కార్డును ప్రవేశపెట్టాయి. అపార్ ఐడీ అనేది దేశవ్యాప్తంగా విద్యార్థులకు వారి విద్యా రికార్డులతో ఇతర వివరాలు తెలుసుకునేలా ఇచ్చే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.

అపార్ ఐడీను వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి కార్డ్‌గా పేర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా విద్యార్థి విద్యా పురోగతిని పర్యవేక్షించడాన్ని సులభతరం చేస్తుంది. అలాగే విద్యార్థి ఒక విద్యా సంస్థ నుంచి మరొక విద్యా సంస్థకు సజావుగా మారడానికి కూడా సహాయపడుతుంది. అపార్ ఐడీ కార్డు విద్యా, వ్యక్తిగత డేటాను కలిగి ఉంటుంది. అపార్ ఐడీ అనేది ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ. ఈ కార్డు దేశవ్యాప్తంగా పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులకు ప్రత్యేకమైన ఐడీ నంబర్‌లను అందిస్తుంది. ముఖ్యంగా విద్యా రికార్డులను డిజిటలైజ్ చేయడంతో కీలకపాత్ర పోషిస్తుంది. వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి కార్డు ద్వారా విద్యార్థికి సంబంధిచి మొత్తం స్టూడెంట్ హిస్టరీను అంటే చదువు వివరాలు, విద్యా స్కోర్‌లు, బహుమతులు ఇతర వివరాలను నమోదు చేసే ఓ ప్రత్యేక ఐడీ కార్డు. అపార్ ఐడీ కార్డు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు డిజిటల్ గుర్తింపుగా పని చేస్తుంది. విద్యా రికార్డులు, క్రెడిట్‌లు, డిగ్రీలకు క్రమబద్ధమైన ప్రాప్యతను అందిస్తుంది. అపార్ ఐడీ కార్డును డిజిటలైజ్ చేసి కేంద్రీకరించవచ్చు. అంటే విద్యార్థి విద్యా రికార్డులు ఒకే చోట సురక్షితంగా అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, అవార్డులు, బహుమతులు, ఇతర ధ్రువపత్రాలు వంటి వాటి భౌతిక కాగితపు పత్రాల ఇబ్బంది లేకుండా పొందవచ్చు.అపార్ ఐడీ అనేది ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ఇది ఆధార్ కార్డు మాదిరి జీవితంలో ఓ సారి మాత్రమే పొందవచ్చు.

**అపార్ రిజిస్ట్రేషన్ ఇలా**

అపార్ రిజిస్ట్రేషన్ కోసం అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ) బ్యాంక్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

అక్కడ మై అకౌంట్‌పై క్లిక్ చేసి, విద్యార్థి అనే ఎంపికను ఎంచుకోవాలి.

మీ ఆధార్ నంబర్, ఇతర అవసరమైన వివరాలతో డిజిలాకర్‌లో నమోదు చేసుకోవాలి.

డిజిలాకర్‌లోకి లాగిన్ అయి కేవైసీ ధ్రువీకరణ కోసం ఆధార్ వివరాలను పంచుకోవడానికి సమ్మతిని అందించాలి.

పాఠశాల పేరు, తరగతి, కోర్సు వివరాలతో సహా విద్యా సమాచారాన్ని నమోదు చేయాలి.

వివరాలన్నీ సమర్పించాక మీ అపార్ ఐడీ కార్డు కార్డ్ జనరేట్ అవుతుంది.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ తర్వాత అపార్ ఐడీ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు





**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 27,(నినాదం న్యూస్):**

జిల్లాలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సురేఖ దంపతులు కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, తనయుడు విజిత్ రావు తమ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అంతేకాక బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఓటు వేశాడు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలు గురువారం ముగిశాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీ సులు కట్టుదిట్టమైన భద్రత చేపట్టారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వరకు ఓటింగ్ నిర్వహించారు. ఉదయం నుంచి ఓటర్లు ఓటు వేయడానికి బారులు తీరారు. సింగరేణి కార్మికుల సైతం మొదటి షిఫ్ట్ లో రెండు గంటలు వెలుసుబాటు ఇవ్వడంతో అధిక సంఖ్యలో పా ల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఓటింగ్ ప్రక్రియ సరళిని పరిశీలించారు. ఎమ్మెల్సీ పట్టభద్రులు 60 శాతం, ఉపాధ్యాయులు 88 శాతం ఓటింగ్ పోలింగ్ నమోదయింది.






# పోలింగ్ ప్రశాంతం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి27(నినాదం న్యూస్):**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు గురువారం సందర్శించారు. జిల్లాలోని17 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో కొనసాగినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళని పరిశీలించారు. జిల్లాలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొత్తం మీద ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి27(నినాదం న్యూస్):**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో గురువారం నిర్వహించిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సరళి ఈ విధంగా ఉంది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రులు 664 మందికి గాను 504, ఉపాధ్యాయులు 59 మందికి గాను 52 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిర్పూర్ టీ లో పట్టభద్రులు 330 మందికి గాను 259, ఉపాధ్యాయులు 23 మందికి గాను 21, రెబ్బనాలో పట్టభద్రులు 728 మందికి గాను 561, ఉపాధ్యాయులు 29 మందికి గాను 28, కాగజ్ నగర్ లో పట్టభద్రులు 2120 మందికి గాను 1442, ఉపాధ్యాయులు 208 మందికి గాను 194, బెజ్జూరులో పట్టభద్రులు 317 మందికి గాను 232, ఉపాధ్యాయులు 13 మందికి గాను 12, సిర్పూర్ (యు) లో పట్టభద్రులు 41 మందికి గాను 34, ఉపాధ్యాయులు 8 మందికి గాను 7గురు, వాంకిడీలో పట్టభద్రులు 216కు గాను 139, ఉపాధ్యాయులు 16 మందికి గాను 12, లింగాపూర్ లో పట్టభద్రులు 159 మందికి గాను 113, ఉపాధ్యాయులు ఇద్దరికీ ఇద్దరు, దహెగాంలో పట్టభద్రులు 231 మందికి గాను 161, ఉపాధ్యాయులు 10మందికి గాను ఏడుగురు, కెరమెరిలో పట్టభద్రులు 192 మందికి గాను 162, ఉపాధ్యాయులు 20 మందికి గాను 16, తీర్యానిలో పట్టభద్రులు 223 మందికి గాను 108, ఉపాధ్యాయులు 20 మందికి గాను 19, పెంచికల్ పేటలో పట్టభద్రులు 159 మందికి గాను 134, ఉపాధ్యాయులు ఇద్దరికీ ఇద్దరు, చింతల మానేపల్లి లో పట్టభద్రులు 266 మందికి గాను 227, ఉపాధ్యాయులు నలుగురికి నలుగురు, కౌటాలలో పట్టభద్రులు 393 మందికి గాను 291, ఉపాధ్యాయులు 25 మందికి గాను 23 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):**

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. మంథని మండలం గుంజపడుగు గ్రామంలో బుధవారం రాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన శివ శంకర్ కిరాణ దుకాణంను ఆయన పరిశీలించి బాధితుడు ఊదరి శివ శంకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో జీవనాధారమైన కిరణ దుకాణంలోని సామాన్లు, వస్తువులు కాలి బూడిదయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆధారం కోల్పోయిన బాధితుడికి సాయం అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ప్రమాదంపై అధికారులు స్పందించి ప్రభుత్వపరంగా ఆదుకునే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్, బీజేపీ మధ్య వార్



## నస్పూర్ లో.. రణరంగం

- ఎస్సై చేయి చేసుకున్నాడని రోడ్డుపై బైఠాయించిన బీజేపీ కార్యకర్తలు
- బీజేపీ కార్యకర్తకు గాయం
- రంగంలోకి దిగిన సీపీ

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :**

నస్పూర్ లోని తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గురువారం ఉదయం పోలింగ్ కేంద్రం వద్ద బిజెపి నాయకుడు కమలాకర్ రావు ఉన్నాడు. శాంతి భద్రత ల దృష్ట్యా పరిశీలనలో భాగంగా నస్పూర్ ఎస్సై సుగుణాకర్ పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లాడు. పోలింగ్ కేంద్రానికి కమలాకర్ రావు ను దూరంగా ఉండాలని తెలపడంతో ఇరువురి మధ్య మాటలు యుద్ధం మొదలైంది. కమలాకర్ పై చేయి చేసుకున్నాడని భాజపా కార్యకర్తలు ఆరోపిస్తూ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఎస్ఐ సుగుణాకర్ క్షమాపణ చెప్పాలంటూ వాగ్వాదానికి దిగారు. నేను చేయి చేసుకోలేదని ఎస్ఐ తెలిపిన పట్టించుకోకుండా రహదారిపై ధర్నా చేయడంతో వాహనాలు సుమారు 20 నిమిషాల పాటు నిలిచిపోయాయి. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ సంఘటన స్థలం చేరుకోవడంతో ఎస్ఐ సుగుణాకర్ ఎలా కొట్టావని ప్రశ్నించాడు. నేను చేయి చేసుకోలేదని చెప్పడంతో బీజేపీ కార్యకర్తలు ఆగ్రహానికి గురయ్యారు. ఇద్దరి మధ్య మాటలు యుద్ధం మొదలైంది. దీనికి తోడు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మధ్య పోరు మొదలైంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. రాళ్లతో దాడి జరగడంతో బిజెపి కార్యకర్తకు గాయాలయ్యాయి. ఒక్కసారిగా ఓటు వేయడానికి వచ్చిన ఓటర్ల కు టెన్సన్ వాతావరణం నెలకొంది. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పోలీసులు ఎంత ప్రయత్నించినా ఇరు వర్గాలను అదుపు చేయలేదు. మంచిర్యాల ఏసిపి ప్రకాష్ , పోలీసులు ఘర్షణను నియంత్రించడానికి అష్ట కష్టాలు పడ్డారు. రామగుండం సీపీ శ్రీనివాస్ రంగంలోకి ఇరు వర్గాలను అదుపు చేశారు. రామగుండం సిపి మాట్లాడుతూ ఘర్షణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



### ఎస్సై పై చర్యలు తీసుకోవాలి : బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

నస్పూర్ ఎస్సై సుగుణాకర్ భాజపా నాయకుడు కమలాకర్ రావు పై చేయి చేసుకున్నాడని అతనిపై వెంటనే చర్యల తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గత 14 నెలలుగా దాడులు దాడులు నిత్యం జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్సీ అభ్యర్థి వద్ద గెలుపు కోసం కోట్ల రూపాయలు తీసుకున్నాడని ఇప్పుడు ఓడిపోతానని భయంతో బిజెపి కార్యకర్తలను పోలింగ్ కేంద్రాల వద్ద ఉండవద్దని వారి కార్యకర్తలతో దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాక పోలీసులు కమలాకర్ రావును అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాళ్లతో దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# ఓటింగ్ సరళిని పరిశీలించిన ప్రభుత్వ విప్



**ధర్మారం ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):**

మండలంలో పట్టభద్రుల ఓటింగు సందర్భంగా ధర్మారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ కలిసి వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేంద్రం వద్దనే ఉండాలని ఓటు వేయడానికి వచ్చే ఓట్లరకు ఓటింగు విధానం పైన అవగాహన కల్పించాలని,దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను వాహనాల సౌకర్యం ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించి ఓటు హక్కును వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని,పోలింగ్ సమయం పూర్తి అయ్యే వరకు ఎవరూ పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ వైర్ చైర్మన్ లింగయ్య ధర్మారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, నాయకులు రాజేశం గౌడ్, దేవి జనార్ధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గంధం మహిపాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎంపీపీ

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):**

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉ మ్మడి జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్ని కలను పురస్కరించుకొని గురువారం సుల్తానా బాద్ మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, గొల్లపల్లి మాజీ ఎంపిటిసి గట్టు శ్రీనివాస్, బిఆర్ఎ స్ యువ నాయకుడు కొయ్యడ అజయ్ గౌడ్ లు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని పోలింగ్ కేంద్రంలో తమ ఓ టు హక్కును వినియోగించుకున్నారు.



# ఓటు హక్కును వినియోగించుకోవాలి
## పోలింగ్ తీరును పరిశీలించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 27 (నినాదం):**

ఎలిగేడులో పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను గురువారం సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువత, విద్యావంతులు, ఉద్యోగులు సక్రమంగా వినియోగించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పోలింగ్ సరళి,పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లోకి సింగరేణి రెస్క్యూ సిబ్బంది

**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 27, నినాదం న్యూస్:**



సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సింగరేణి సంస్థకు చెందిన రెస్క్యూ బృందాలు శ్రీశైలం ఎమర్జెన్సీ సొరంగం (ఎస్ఎల్ బీ సి) సహాయ పనుల్లో పాల్గొనుటకు బయలుదేరి వెళ్ళాయి. ప్రమాద ఘటన జరిగిన వెంటనే సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు 16 మంది తో కూడిన రెస్క్యూ బృందం టన్నెల్ వద్దకు చేరుకొని సహాయక పనులలో నిమగ్నమయ్యాయి. అలాగే ఈరోజు 100 మంది సభ్యులతో కూడిన రెస్క్యూ సిబ్బంది నాలుగు వాహనాలలో శ్రీశైలం ఎస్.ఎల్.బి.సి టన్నెల్ వద్దకు బయలుదేరి వెళ్లాయి. ఈ సహాయక పనులలో పాల్గొనడానికి రామగుండం రెస్క్యూ స్టేషన్, మందమర్రి, భూపాల పల్లి మరియు కొత్తగూడెం నుండి సింగరేణి రెస్క్యూ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఈ ఘటన పై సంస్థ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 27 (నినాదం):**



పెద్దపల్లి జిల్లాలో జరుగుతున్న పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం లో ఉన్న పట్టభద్రులు,టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ శాసన మండలిలో గ్రాడ్యుయేట్స్,టీచర్స్ స్థానాల కోసం ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, 36 పోలింగ్ కేంద్రాలలో గ్రాడ్యుయేట్స్,14 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కు వినియోగిస్తున్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు 31వేల గ్రాడ్యుయేట్ ఓటర్స్, 1100 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని,7 రూట్ లలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రతి దగ్గర జిల్లాలో పోలింగ్ సకాలంలో ప్రారంభమైందని,సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారని,సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని,ఉదయం 10 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 1467 మంది,మహిళలు 621మొత్తం 2088 మంది ఓటర్లు అనగా 6.73 శాతం,టీచర్స్ ఎన్నికలలో పురుషులు 100 మంది, మహిళలు 52 మొత్తం 152 మంది ఓటర్లు అనగా 13.68 శాతం పోలింగ్ జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు కట్టు దిట్టంగా చేశామని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లంతా పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**ధర్మారం ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి .తాసిల్దార్ ఎండి వకీల్ తెలిపిన పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టభద్రుల మొత్తం ఓట్లు మండలంలో 2,070కి గానూ పోలైన పురుషుల ఓట్లు:889 కాగా పోలైనస్త్రీల ఓట్లు: 441కాగా మొత్తం పోలైన ఓట్లు : 1,330 నమోదైన పోలింగ్ శాతం: 64.25. నమోదయిందని, కాగా టీచర్ ఎమ్మెల్సీ మొత్తం ఓటర్లు:67,పోలైన పురుషుల ఓట్లు: 45. కాగా పోలైన స్త్రీల ఓట్లు 20 మొత్తం పోలైన ఓట్లు:65 నమోదైన పోలింగ్ శాతం 97. అని ఆయన తెలిపాడు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఓటింగ్

- సెక్టర్ ఇన్చార్జి తాహసిల్దార్ రామచంద్రారావు - పట్టభద్రులు 69.07 , టీచర్స్ 88.97 శాతం పోలింగ్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల లో గురువారం జరిగిన పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొన సాగిందని సెక్టార్ ఇన్చార్జి సుల్తానాబాద్ తాహసి ల్దార్ రామచంద్రారావు తెలియజేశారు.ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ సందడి ఎన్నికల నియమావళి సమయం ముగిసే వరకు ప్ర శాంతంగా కొనసాగిందనిఅన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల వ్యాప్తంగా 3459 మంది పట్టభద్రులు 127 మంది ఉపాధ్యాయ ఓటర్లు కలిగి ఉన్నాయి అని,3449 ఓట్లకు 2389 ఓట్లు పోలుకాగా 69.07 శాతం న మోదు కాగా 127 మంది ఉపాధ్యాయ ఓట్లను 113 ,(88.97 శాతం) మంది ఉపాధ్యాయులు త మ ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొ న్నారు. పోలింగ్ కేంద్రాలను ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చే శారు. అలాగే తహసిల్దార్ తోపాటు ఆర్ ఐ వినోద్, జూనియర్ అసిస్టెంట్ సుకుమార్,అరుణ్ రెవెన్యూ సిబ్బంది ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసేంతవర కు అక్కడే ఉన్నారు.



**పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ..**

ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏ క్క, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీ లించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



## బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని...

# అప్పుల ఊబిలో ముంచింది

- ఆర్థిక ఇబ్బందులు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తుంది
- మార్చి 2న రూ.721 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు
- రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబీలో ముంచిందని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు. టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజు సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు. వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపాన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. మార్చి 2న రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్, జూనియర్ కళశాల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ.81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు అభి వృద్ధి కార్యక్రమాల అంశాలపై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఆయన నివాస గృహంలో రాష్ట్ర ప్రణా ళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే వాటిపై నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు చిన్నారెడ్డి తెలి పారు. మార్చి 2న సీఎం రేవంత్ రెడ్డి వనపర్తిలో పర్యటించనున్నట్లు చెప్పారు. వనపర్తిలో తనతో పాటు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులతో రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని చెప్పారు. అనంతరం జిల్లా కేంద్రంలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతారని ఆయన చెప్పారు.

# సీఎం పర్యటన విజయవంతం చేయాలి

## నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆదేశం





**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)** మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు వస్తున్న సందర్భంగా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లు ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో హెలిప్యాడ్ ఏర్పాట్లు, ముందు భాగంలో నిర్వహించనున్న ప్రజాపాలన - ప్రగతి బాట బహిరంగ సభకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించనున్న వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఎలాంటి ఏర్పాటు చేయాలనే విషయాలపై పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులతో చర్చించారు. వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వారి చేతుల మీదుగా జరిగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జాబ్ మేళా, నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసుకోవాలని మల్లు రవి, తూడి మేఘారెడ్డి లు కలెక్టర్ కు సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి లో విద్యాభ్యాసం చేసే సమయంలో అద్దెకు ఉండి చదువుకున్న ఇంటిని పరిశీలించి ఇంటి యజమాని పార్వతమ్మతో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆ ఇంటిని సందర్శించనున్నారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఇటీవల వనపర్తి జిల్లా నుండి బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ప్రస్తుత ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ వేంకటేశ్వర రావు, సిఐ, ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

## అధికారుల సమన్వయంతోనే పోలింగ్ సక్సెస్ - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






**భూపాలపల్లి ఫిబ్రవరి 27, (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా జయశంకర్ భూపాలపల్లిజిల్లాలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో నిర్వహించిన ఎన్నికల్లో ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 93 శాతం, కరీంనగర్- నిజామాబాద్- మెదక్-ఆదిలాబాద్ ఉపాధ్యాయల పోలింగ్ 92 శాతం, పట్టభద్రుల శాతం 76 శాతం జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు జరిగినట్లు ఆయన తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల్లో 329 మంది ఓటర్లు ఉన్నారని, 308 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 93 శాతం జరిగినట్లు తెలిపారు. నిజామాబాద్-మెదక్ ఆదిలాబాదు-కరీంనగర్ పట్టభద్రులు 2483 మందికి గాను1903 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 76 శాతం నమోదైనట్లు తెలిపారు. అలాగే నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మిల్సి ఎన్నికకు 83 మంది ఓటర్లు ఉండగా 77 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 92 శాతం నమోదైనట్లు తెలిపారు. జిల్లాలో ఎమ్మిల్సి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పోలింగ్ నిర్వహణలో బాగస్వాములైన అన్ని శాఖల అధికారులను ఆయన అభినందించారు. పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య వరంగల్, కరీంనగర్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు పోలింగ్. సామగ్రి పంపనున్నట్లు ఆయన వివరించారు.

## బాలీవుడ్ నటి అమీషా పటేల్‌కు చేదు అనుభవం




బాలీవుడ్ నటి అమీషా పటేల్‌కు చేదు అనుభవం ఎదురైంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివుడిని దర్శించుకునేందుకు ముంబై జుహూలోని ఓ శివాలయానికి వెళ్లారు అమీషా పటేల్. ఇక అమీషా పటేల్ వచ్చిందని తెలిసిన అక్కడి భక్తులు, బాబాలు ఒక్కసారిగా ఆమెని చూసేందుకు ఎగబడ్డారు. అమీషా ఆలయంలో పూజలు చేస్తున్న సమయంలో అమెతో ఫొటోలు దిగేందుకు ఫ్యాన్స్‌తో పాటు సాధువులు సైతం పోటీ పడ్డారు. ఒక్కసారిగా ఆమెను చుట్టుముట్టి ఫొటోలు తీసుకున్నారు. అయితే సెల్ఫీల కోసం జనాలు ఎగపడటంతో అమీషా చాలా ఇబ్బంది పడిరది. అది గమనించిన టెంపుల్ సెక్యూరిటీ వారిని చెదరగొట్టే ప్రయత్నం చేయడంతో పాటు. అమీషాతో సెల్ఫీ దిగేందుకు ముందుకు వచ్చిన ఒక సాధువుని అక్కడి నుంచి లాక్కెల్లారు. ఇక బాబా నుంచి తనను రక్షించినందుకు టెంపుల్ సెక్యూరిటీ సిబ్బందికి అమీషా పటేల్ కృతజ్ఞతలు తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే గదర్ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది అమీషా పటేల్. సన్నీ డియోల్ హీరోగా వచ్చిన ఈ చిత్రంలో అమీషా కథానాయికగా నటించింది. అనిల్ శర్మ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం దాదాపు రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

## కాయలోహర్ జాతకం

# మారిపోయింది!



మూడేళ్ళ క్రితం శ్రీవిష్ణు మూవీ 'అల్లూరి'లో నటించిన కాయదు లోహర్ తాజాగా 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీతో మరోసారి తెలుగువారిని పలకరించింది. ఈ సారి ఈ మూవీని తెలుగువాళ్ళు బాగానే ఆదరించారు. తమిళ డబ్బింగ్ సినిమా అయినా... గత వారం విడుదలైన సినిమాలలో కాస్తంత ఆదరణ దీనికే లభించింది. దాంతో కాయదు లోహర్ పై మన నిర్మాతలు దృష్టి సారించారు. మరీ ముఖ్యంగా కాయదు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని డైరెక్ట్ గా కాయదు చెప్పలేదు కానీ ఓ తెలుగు సినిమాలో తనకు ఛాన్స్ లభించిందని తెలిపింది. ఈశాన్య భారత్ లో పుట్టిన కాయదు లోహర్ పెరిగింది పూణేలో. అయితే ఇప్పటికే అమ్మడు దక్షిణాది చిత్రాలను చుట్టేసింది. ఏ భాషా చిత్రంలో నటించానా ఆ భాషను నేర్చుకోవడానికి కాయదు గట్టిగా ప్రయత్నిస్తుంది. అలా ఇప్పటికే చక్కగా తమిళం మాట్లాడేస్తోంది. తెలుగులో 'అల్లూరి'లో నటించే సమయంలో కాస్తంత మన భాషనూ అర్థం చేసుకునే స్థితికి చేరింది. ఇప్పుడిప్పుడే క్యూట్ క్యూట్ గా తెలుగు పదాలను పలుకుతోంది. ఇంతకూ విషయం ఏమంటే... విశ్వక్ సేన్‌హీరోగా కె.వి. అనుదీప్ దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న 'ఫంకీ' మూవీలో కాయదు ఛాన్స్ దక్కించుకుంది.

## చీరకట్టులో మెరిసిన మలయాళ ముద్దుగుమ్మ పనుపమపరమేశ్వరన్



మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ముద్దుగుమ్మల్లో అనుపమ పరమేశ్వరన్ క్రేజే వేరు. ఈ చిన్నది తక్కువ సమయంలోనే విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన అఆ సినిమాలో నటించింది. ఈ సినిమాలో సెకండ్ హీరో యిన్‌గా నటించి మెప్పించింది అనుపమ. ఆతర్వాత ఈ బ్యూటీ క్రేజ్ పెరిగిపోయింది. సోలో హీరోయిన్‌గా నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్‌గా నిలిచాయి. యంగ్ హీరోలందరి సరసన నటించిన ఈ వయ్యా రి తెలుగులో స్టార్ హీరోయిన్ క్రేజ్ ను సొంతం చేసుకుంది. అయితే అనుపమ పరమేశ్వరన్ ఇప్పటివరకు రొమాంటిక్ సీన్స్ లో నటించలేదు. అలాగే బోల్డ్ గానూ కనిపించలేదు. మొన్నామధ్య మాత్రం రౌడీ బాయ్స్ సినిమాలో లిప్ లాక్ తో షాక్ ఇచ్చింది. దాంతో అభిమానులంతా అవాక్ అయ్యారు. అనుపమ ఇలా లిప్ లాక్ తో రెచ్చిపోయిందేంటి అంటూ ఆశ్చర్యపోయారు. ఇక ఇప్పుడు సిద్దూ జొన్నలగడ్డ హీరోగా నటించిన టిల్లు స్క్వేర్ సినిమాలో హీరోయిన్ గా చేసింది అనుపమ. అయితే ఈ సినిమాలో అనుపమ మునుపెన్నడూ లేని విధంగా బోల్డ్ గా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం అనుపమ లేడీఓరియేంటెడ్ సినిమాలు చేస్తుంది. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ చీరకట్టులో కొన్ని ఫోటోలు షేర్ చేసింది . ఈ ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.

## మా పుట్టబోయే పిల్లలపై కామెంట్స్ చేస్తున్నారు : ప్రియమణి



ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వరుస అవకాశాలు దక్కించుకుంటోంది అందాల తార ప్రియమణి . దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ ప్రియమణికి మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా మారిపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటి.. వివాహం అనంతరం ఎదురైన అనుభవాలను పంచుకుంది. మతాంతర వివాహం కారణంగా తాను లవ్ జిహాద్ ఆరోపణలను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తనకు పుట్టబోయే బిడ్డల గురించి కూడా అనవసరంగా కామెంట్స్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. 2017లో ప్రియమణి ఈవెంట్ ఆర్గనైజర్ అయిన ముస్తఫా రాజ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. 2016లో వీరి నిశ్చితార్థం జరిగింది. నిశ్చితార్థం జరిగిన నాటి నుంచి తనపై విమర్శలు ఎక్కువయ్యాయని ప్రియమణి తెలిపింది. 'ఎనిమిదేళ్ల క్రితం మా వివాహం అయ్యింది. ఇప్పటికీ మా పెళ్లి విషయంలో ట్రోల్స్ చేస్తూనే ఉన్నారు. 2016లో నిశ్చితార్థం జరిగింది. ఈ ఆనందకరమైన విష యాన్ని అందరితో పంచుకోవాలనుకున్నా. ఇది తెలిసి అంతా సంతోషిస్తారని అనుకున్నా. బదు లుగా నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది.




# రజనీకాంత్ సరసన పూజా హెగ్డే ఫిక్స్

## అధికారికంగా తెలిపిన కూలీ మూవీ టీం

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'. నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రధారులు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది. దీనికి సంబంధించి ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లునిక్ పోస్టర్ పూజా హెగ్డేదేనంటూ ఖరారు చేశారు. ఇందులో పూజా ఇందులో కీలక పాత్రలో నటించనున్నారా, ప్రత్యేక గీతంలో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు 'జైలర్'లోని 'కావాలయ్యా' పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. ఆమిర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు ఆగస్టులో రిలీజ్ చేసే అవకాశం ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741